నా కుటుంబ నుంచి నన్ను దూరం చేసిన వాళ్లని వదలను: కవిత




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

నాగార్జున సాగర్‌కు పోటెత్తిన వరద.. 26 గేట్లు ఎత్తివేత




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 266 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- సోమవారం 22 సెప్టెంబర్ 2025


## జిఎస్టితో 'వన్ నేషన్-వన్ ట్యాక్స్'

# కల సాకారం: మోడీ



**న్యూఢిల్లీ:సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్)::** సోమవారం నుంచి కొత్త జిఎస్‌టి శ్లాబ్ రేట్లు అందుబాటులోకి రానున్న వేళ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జాతినుద్దేశించి ప్రసంగించారు. తన ప్రసంగంలో ఆయన మొదటిగా దేశ ప్రజలకు దేవీ నవరాత్రుల శుభాకాంక్షలు తెలియజేశారు. "రేపటి నుంచి కొత్త చరిత్ర ప్రారంభం అవుతుంది. రేపటి నుంచి జిఎస్టి ఉత్సవ్ ప్రారంభం అవుతుంది. జిఎస్టి మార్పులతో పేదలు, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు జరిగింది. దేశమంతా సంతోషపడే జిఎస్టి సంస్కరణలు అమల్లోకి వస్తున్నాయి. జిఎస్టి 2.0 సంస్కరణలు భారత వృద్ధిరేటుకు మరింత ఊతమిస్తాయి. కొత్త జిఎస్టి వల్ల ఉత్పత్తిదారులకు, వినియోదారులకు ఇద్దరికీ ప్రయోజనమే. జిఎస్టి సంస్కరణలు ఆత్మ నిర్భర్ భారత్‌కు ఊతమిస్తాయి. జిఎస్టి సంస్కరణలతో పెట్టుబడుల ప్రవాహం పెరుగుతుంది" అని మోడీ అన్నారు.గతంలో దేశంలో రకరకాల పేర్లతో ఎన్నో పన్నులు ఉండేవని ప్రధాని మోడీ అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని రకాల పన్నులను రద్దు చేసి జిఎస్టిని తీసుకువచ్చామని పేర్కొన్నారు. "జిఎస్టి సంస్కరణలతో ప్రజల పొదుపు పెరుగుతుంది. ప్రజలను గందరగోళం నుంచి జిఎస్టి బయటపడేసింది. పన్నుల సంస్కరణలతో వృద్ధిరేటు స్థిరంగా కొనసాగుతోంది. జిఎస్టితో మిగతా2లో...

## ఏడు యుద్ధాలు ఆపా..

# 'నోబెల్' నాకే ఇవ్వాలి?: ట్రంప్

**భారత్-పాక్ ఘర్షణ ఆపింది నేనే మరోసారి ట్రంప్ వ్యాఖ్య**

**రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపితే ఖచ్చితంగా నోబెల్ బహుమతి వస్తుందని ఆశాభావం**



**వాషింగ్టన్:సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** భారతదేశం-పాకిస్తాన్ మధ్య యుద్ధాన్ని తానే నివారించినట్లు అమెరికా ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్ పునరుద్ఘాటించారు. వాణిజ్యం ద్వారా ఆవివాదాన్ని పరిష్కరించానన్నారు. ఈ ఏడాది ఏడు యుద్ధాలను నివారించిన తనకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. శనివారం అమెరికన్ కార్నర్ స్టోన్ ఇనిస్టిట్యూట్ వ్యవస్థాపకుల విందు సందర్భంగా ట్రంప్ ప్రసంగించారు. తాము శాంతి ఒప్పందాలను రూపొందించి, యుద్ధాలను నివారించామని, అలాగే, భారతదేశం- పాకిస్తాన్, థాయిలాండ్- కంబోడియా మధ్య యుద్ధాలను ఆపివేశామని ట్రంప్ అన్నారు.భారతదేశం- పాకిస్తాన్ మధ్య యుద్ధాన్ని వాణిజ్యం ద్వారా తాను ఆపిన విషయాన్ని వివరించారు. రెండు దేశాల నాయకులపట్ల మిగతా2లో...

## రాష్ట్రం అంతా సౌభాగ్యంగా

# ఉండాలి

**ఈ తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ తో సుఖశాంతులు పెంపొందాలి**

**మహిళలు సంపదతో ఆర్థికంగా ఎదగాలి**

**హనుమకొండ వేయి స్తంభాల దేవాలయం వద్ద రాష్ట్ర స్థాయి బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవం లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**ప్రారంభోత్సవ వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో పాటు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, దనసరి అనసూయ సీతక్క, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు**







## చిట్టి తల్లీ నిశ్చింతగా

# చదువుకో..

**కెజిబివిలో సీటు ఇప్పించే బాధ్యత నాది: లోకేష్**

**అమరావతి:సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** కెజిబివిలో సీటు రాలేదని పత్తి పొలాల్లో కూలీగా వెళుతున్న జెస్సీ కథనం తనని కదిలించిందని మంత్రి నారా లోకేష్ తెలిపారు. చదువుకోవాలనే జెస్సీ ఆశను వెలుగులోకి తీసుకొచ్చిన మీడియాకు అభినందనలు తెలిపారు. నారా లోకేష్ తన సోషల్ మీడియా ఖాతాలో స్పందించారు. విద్యాశాఖ అధికారులతో మాట్లాడానని, చిట్టి తల్లీ! కెజిబివిలో సీటు వస్తుందని స్పష్టం చేశారు. నిశ్చింతగా చదువుకో! పరిస్థితులు ఏమైనా కానీ పుస్తకాలు, పెన్ను పట్టాల్సిన చేతులు పత్తి చేలో మగ్గిపోవడం బాధాకరమన్నారు. తల్లిదండ్రులు పిల్లలను బడికి మిగతా2లో...

## అమర వీరుల కుటుంబాలకు

# 25 వేల పెన్షన్ ఇవ్వాలి


**అమర వీరుల కుటుంబాలకు 25 వేల పెన్షన్ ఇవ్వాలి**

**ఉద్యమకారులకు గుర్తింపునివ్వాలి**

**తెలంగాణ బతుకు పోరాటమే' బతుకమ్మ'**

**తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొ. కోదండరాం**

**తెలంగాణ అమరులను స్మరించుకుంటూ పెద్దలకు బియ్యం**




## డివైడర్‌ను ఢీకొట్టిన కారు..

**ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి**



**హైదరాబాద్,సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** బాపట్ల జిల్లా మార్టూరు మండలం కోలలపూడి వద్ద ఆదివారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృత్యువాత పడ్డారు. తిరుపతి నుంచి పిఠాపురానికి వెళుతున్న కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. అతివేగం, కుక్క అడ్డురావడమే ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే హైవే పెట్రోలింగ్ సిబ్బం ది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ముమ్మరం చేశారు. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్ర గాయాలతో బయట పడ్డారు. క్షతగాత్రులను మిగతా2లో...

## రాష్ట్రంలో మూడు రోజుల పాటు

# వర్షాలు




## గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు...

### - 34 మంది మృతి






## ఆ విషయంలో చిన్నపిల్లాడిలా జగన్ మారాం చేస్తున్నారు: హెూంమంత్రి

**అమరావతి:సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ప్రజలే ప్రతిపక్ష హెూదా ఇవ్వలేదని హెూంమంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. ప్రతిపక్ష హెూదా స్పీకర్ ఇచ్చేది కాదు అని ప్రతిపక్ష హెూదా ప్రజలు ఇవ్వాలన్నారు. పులివెందుల ఎమ్మెల్యేగా అసెంబ్లీకి రావాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీకి వెళ్లే అవకాశం జగన్ ఎమ్మెల్యేలకు ఇవ్వకపోవడం దురదృష్టకరమని మిగతా2లో...

## వరద బాధితులకు సాయం అందించడంలో ప్రభుత్వం విఫలం: హరీష్ రావు



**హైదరాబాద్:సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** వరద బాధితులకు సాయం అందించడంలో రేవంత్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు. రాంగోపాల్ పేట్‌లోని వరద ప్రాంతాల్లో హరీష్ రావు పర్యటించారు. మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో వరదముంపుకు గురైన 1500 కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హరీష్ మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరి ఆయన హెూదాను తగ్గించే విధంగా ఉందని, వరద బాధితులకు ఆర్థిక సాయం, నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. నాలాల పూడిక తీత పనులు మిగతా2లో...

## జిఎస్టితో 'వన్ నేషన్-వన్ ట్యాక్స్' కల సాకారం: మోడీ

(మొదటి పేజీ తరువాయి)

'వన్ నేషన్-వన్ ట్యాక్స్' స్వప్నం సాకారమైంది. ఒక నగరం నుంచి మరో నగరానికి వస్తు రవాణా సులభమవుతోంది. రాష్ట్రాల మధ్య వస్తు రవాణా కూడా ఇకపై చౌకగా మారుంది. నిత్యావసర వస్తువులపై కేవలం 5 శాతం మాత్రమే పన్ను. జిఎస్టి కొత్త సంస్కరణలతో ఆర్థిక వ్యవస్థ మరింత పరుగులు పెడుతుంది. పేదలు, మధ్య తరగతి ప్రజలు ఉపయోగించే అనేక వస్తువులపై సున్నా శాతం జిఎస్టి ఉంటుంది. కొన్ని వస్తువులపై 5 శాతం జిఎస్టి మాత్రమే ఉంటుంది. మధ్యతరగతి ప్రజలపై పన్ను భారం తగ్గించేందుకే రూ.12 లక్షల వరకూ ఐటి మినహాయింపు ఇచ్చాం." అని మోడీ అన్నారు.జిఎస్టి తగ్గింపుతో దుకాణాల యజమానులు కూడా సంతోషంగా ఉన్నారు అని మోదీ పేర్కొన్నారు. "నాగరిక్ దేవోభవ.. నినాదంతో మేం ముందుకెళ్తున్నాం. జిఎస్టి తగ్గించడంతో కుటీర పరిశ్రమలకు ఎంతో మేలు జరుగుతోంది. దేశ ప్రజలంతా స్వదేశీ మంత్రం పాటించాల్సిన అవసరం ఉంది. విదేశీ వస్తువుల వినియోగం తగ్గించాల్సిన అవసరం ఉంది. హెూటల్స్ సేవలపై కూడా జిఎస్టి తగ్గించాం. కొత్త సంస్కరణలు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతమిస్తాయి.ఎంఎస్ఎంఇలకు అత్యధిక ప్రయోజనం చేకూరేలా మార్పులు చేశాం" అని మోడీ తెలిపారు.

## ఏడు యుద్ధాలు ఆపా.. 'నోబెల్' నాకే ఇవ్వాలి?: ట్రంప్

(మొదటి పేజీ తరువాయి)

తనకు గౌరవం ఉందని అంటూ, వారు అమెరికాతో వ్యాపారం చేయాలను కుంటున్నారని అన్నారు. తాను నివారించిన యుద్ధాలను ఏకరవు పెడుతూ, భారత్- పాకిస్తాన్, థాయిలాండ్- కంబోడియా, అర్మేనియా -కొసావో, సెర్బియా, ఇజ్రాయెల్ - ఉరాన్, ఈజిప్ట్- ఇథియోపియా, రువాండా - కాంగో యుద్ధాలు తన కారణంగానే ఆగిపోయాయని అమెరికా ప్రెసిడెంట్ చెప్పారు. వాటిలో 60శాతం వాణిజ్యం కారణంగానే ఆగిపోయాయని వెల్లడించారు. భారతదేశం-పాకిస్తాన్ అణ్వాయుధాలు గల దేశాలని, రెండు దేశాలు యుద్ధం ఆపని పక్షంలో వాణిజ్యం నిలిచిపోతుందని తాను హెచ్చరించడంతో వారు యుద్ధం నిలిపివేశారని ట్రంప్ మరో సారి పేర్కొన్నారు.రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని ఆపగలిగితే, తనకు నోబెల్ బహుమతి ఇచ్చే అవకాశం ఉందని తనకు తెలిపారని ట్రంప్ వివరించారు. సరే మిగతా ఏడు యుద్ధాలను నివారించిన సంగతి ఏమిటని. ఒక్కో యుద్ధం నివారణకు ఒక్క నోబెల్ బహుమతి రావాలని ఆయన అన్నారు. కానీ, రష్యా -ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపివేస్తే, శాంతి బహుమతి పొందగలరని తెలిపారని అమెరికా ప్రెసిడెంట్ వివరించారు. రష్యా - ఉక్రెయిన్ యుద్ధం చాలా పెద్దయుద్ధం అని ట్రంప్ అన్నారు. రష్యా ప్రెసిడెంట్ పుతిన్ తో తనకు మంచి సంబంధాలు ఉండడంతో ఆ యుద్ధం నివారణ సులభంగా జరగగలదని తాను భావించానని ట్రంప్ తెలిపారు. పుతిన్ వైఖరి నిరాశ కలిగించిందని చెబుతూ, ఏమైనా యుద్ధం నివారించి, శాంతి నెలకొల్పి తీరతాం అన్న ఆశాభావాన్ని ట్రంప్ వ్యక్తం చేశారు.

## చిట్టి తల్లీ నిశ్చింతగా చదువుకో..

(మొదటి పేజీ తరువాయి)

పంపితే తల్లికి వందనం వస్తుందని, చక్కనైన యూనిఫామ్, పుస్తకాలు, బ్యాగు, బూట్లు, సాక్సులు, బెల్టు ఇస్తున్నామని లోకేష్ స్పష్టం చేశారు. సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నామని, మన బడిలో పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి ప్రయోజకులుగా తీర్చిదిద్దే బాధ్యత మాది అని పేర్కొన్నారు. పిల్లల భద్రత -భవితకు భరోసానిచ్చే బడికి మించిన సురక్షిత ప్రదేశం లేదని, విద్యకు పిల్లలను దూరం చేయొద్దని తల్లిదండ్రులను వేడుకుంటున్నానన్నారు.

## డివైడర్‌ను ఢీకొట్టిన కారు..

(మొదటి పేజీ తరువాయి)

ఆసుపత్రికి తరలించారు. మృతులను లక్ష్మణ్ (70), సుబ్బాయమ్మ (65), హేమంత్ (25)గా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రాష్ట్రంలో మూడు రోజుల పాటు వర్షాలు


**హైదరాబాద్:సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** తూర్పు బంగాళాఖాతం దాని సమీపంలోని ఉత్తర బంగాళాఖాతంలో ఈ నెల 25వ తేదీ నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఈ ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీంతో సోమవారం రాష్ట్రంలో నిర్మల్, నిజామాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్క భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. అలాగే రాష్ట్రంలో మరో రెండు రోజుల పాటు పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

## గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు... 34 మంది మృతి

**కైరో:సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** ఐక్యరాజ్యసమితిలో పాలస్తీనా దేశాన్ని గుర్తించేందుకు అనేక దేశాలు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఇజ్రాయెల్ శనివారం రాత్రివేళ గాజా నగరంపై వైమానిక దాడులు చేసి 34 మంది పాలస్తీనీయుల ప్రాణాలు తీసింది. వారిలో పిల్లలు కూడా ఉన్నారని షిఫా ఆసుపత్రి ఆరోగ్య అధికారులు తెలిపారు. కాగా తాము హమాస్ సైనిక వసతులను పూర్తిగా ధ్వంసం చేయాలనకుంటున్నట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సోమవారం సమావేశం కానున్నది. ఇందులో అనేక దేశాలు పాలస్తీనాను ఓ దేశంగా గుర్తించాలనుకుంటున్నారు. వాటిలో యుకె, ఫ్రాన్స్,కెనడా, ఆస్ట్రేలియా, మల్టా, బెల్జియం, లగ్సెంబర్గ్ వంటివి ఉన్నాయి.ఇజ్రాయెల్ గత 23 నెలల్లో 65000కు పైగా గాజా ప్రజలను చంపేసింది. గాజాలో ఇప్పుడు 90 శాతం మంది నిరాశ్రయులయ్యారు. అక్కడ ఓ మానవ సంక్షోభం నెలకొని ఉంది. క్షామం విలయతాండవం చేస్తోంది.గాజా నగరం నుంచి పాలస్తీనీయులు కాలినడకన, కార్ల ద్వారా వెళ్లిపోతున్నారు. హమాస్ చేతిలో బందీలుగా ఉన్న ఇజ్రాయెలీల కుటుంబీకులు మాత్రం కాల్పుల విరమణ జరగాలని కోరుకుంటున్నారు.

## ఆ విషయంలో చిన్నపిల్లాడిలా జగన్ మారాం చేస్తున్నారు: హెూంమంత్రి

(మొదటి పేజీ తరువాయి)



ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలు చర్చించడానికి అసెంబ్లీ ఒక మంచి వేదిక అని, జగన్ అసెంబ్లీకి రాకపోతే మిగిలిన వైసిపి ఎమ్మెల్యేలను అస్లెంబీకి పంపాలన్నారు. ప్రతిపక్ష హెూదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానంటూ చిన్నపిల్లాడిలా జగన్ మారాం చేస్తున్నారని చురకలంటించారు. వైసిపి హయాంలో చంద్రబాబుకు అవమానం జరిగితే ఆయన ఒక్కరే వాకౌట్ చేశారని, లిక్కర్ స్కామ్‌పై నివేదిక వచ్చాక మాట్లాడతానని అనిత స్పష్టం చేశారు.

# రాష్ట్రం అంతా సౌభాగ్యంగా ఉండాలి

### ఈ తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ తో సుఖశాంతులు పెంపొందాలి

### మహిళలు సంపదతో ఆర్థికంగా ఎదగాలి

### హనుమకొండ వేయి స్తంభాల దేవాలయం వద్ద రాష్ట్ర స్థాయి బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవం లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

### ప్రారంభోత్సవ వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో పాటు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, దనసరి అనసూయ సీతక్క, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు





**హన్మకొండ,సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రకృతిలో లభించే తీరొక్క పూలతో తొమ్మిది రోజుల పాటు మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో గౌరమ్మను పూజిస్తారని, వారి పూజలు ఫల ప్రదమై రాష్ట్రంతో పాటు ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం తెలంగాణ సంగీత అకాడమీ ఆధ్వర్యంలో కాళోజి కళా క్షేత్రంలో కాకతీయ నృత్య ప్రదర్శనతో పాటు, వేయి స్తంభాల గుడి వద్ద బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవ కార్య క్రమాల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవ కార్యక్రమం పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలతో కలిసి ప్రారంభించుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బతుకమ్మ పండుగను పురస్కరించుకొని పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ పండుగను మహిళలు ఎంతో శ్రద్ధతో పూజలు నిర్వహిస్తారని, గౌరమ్మను ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తారు అన్నారు. ఈ బతుకమ్మ పండుగ తొమ్మిది రోజుల పలవంతం కావాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో మహిళలంతా ఆర్థికంగా ఎదగడంతో పాటు శక్తివంతులుగా ఎదగాలని అన్నారు. అంతకుముందు హనుమకొండ బాల సముద్రంలోని కాళోజి కళా క్షేత్రంలో కాకతీయ నృత్య నాటకోత్సవం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని తెలియజేస్తూ తెలంగాణ సంగీత, నాటక అకాడమీ ఛైర్ పర్సన్ ఆచార్య అలేఖ్య పుంజాల ఆధ్వర్యంలో ప్రదర్శించిన నృత్య నాటకాన్ని డిప్యూటీ సీఎం, మంత్రులు, ఎంపి, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు తిలకించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ ఉత్సవం మన సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనం గా ఉందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ఆడపడుచులకు అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రులు కొండా సురేఖ, సీతక్క స్వయంగా బతుకమ్మ పాటలు పాడుతూ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లాలో కలెక్టర్లు స్నేహ శబరీష్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

# అమర వీరుల కుటుంబాలకు 25 వేల పెన్షన్ ఇవ్వాలి

**హైదరాబాద్,సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):**

తెలంగాణ అమరవీరులను స్మరించుకుంటూ వారి త్యాగాలను భవిష్యత్తు తరాలకు అందించడమే పెత్తర మాస రోజు అమరులకు బియ్యమిచ్చే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అభిప్రాయపడ్డారు. తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం. నరసయ్య అధ్యక్షతన గన్ పార్క్ లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు బియ్యమిచ్చే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో శ్రీకాంతాచారి ,యాదయ్య వంటి విద్యార్థుల బలిదానాల త్యాగఫలమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమని అన్నారు. వారి త్యాగాలను, పోరాటాలను భవిష్యత్తు తరాలకు అందించడమే తమ ప్రధాన ఉద్దేశమని ఆయన తెలిపారు. ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు రూ. 25వేల పెన్షన్ ఇవ్వాలని, తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రక్రియను ప్రారంభించాలని ఈ సందర్భంగా కోదండరాం ప్రభుత్వానికి సూచించారు.తెలంగాణ మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ బతుకు పోరాటమే బతుకమ్మ పండుగ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి కార్మిక విభాగం కన్వీనర్ ఆకుల శ్రీనివాస్, బిసి జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ జస్వంత్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్, ఆషప్ప, తెలంగాణ ఉద్యమకారులు ఆనందం ,బండి రమేష్, ఆర్‌టిసి జెఎసి లాలయ్య, జన సమితి నాయకులు భద్రగామ ఆంజనేయులు, హనుమంతు రెడ్డి, విజయ్ కుమార్, తిరుమల్, రవి కాంత్, బట్టల రామచందర్, బాలరాజు, జహీర్, మెరుగు శ్రీనివాస్ యాదవ్, జైపాల్ రెడ్డి, లక్ష్మణ్, సురేష్, రమేష్, హనుమంతు గౌడ్, మాణిక్యం, ఇస్మాయిల్, రసూల్, సుధాకర్, నాగభూషణం, యాదగిరి, కృష్ణ ,బల్వంతు ,రాజు, శేఖర్ మురళి అంజి తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు సాయం అందించడంలో ప్రభుత్వం విఫలం: హరీష్ రావు

(మొదటి పేజీ తరువాయి)

వెంటనే చేపట్టాలన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ ఎంఎల్ఎల అంశంపై కూడా ఆయన స్పందించారు. బహిరంగంగా పార్టీ కండువా మార్చుకుని పార్టీ మారడంలేదనడం సిగ్గుచేటు అని చురకలంటించారు. పార్టీ మారమని మారిన నేతలు చెబుతున్నారని, మారలేదని రేవంత్ చెప్పడం సరికాదన్నారు. తెలంగాణ దసరా, బతుకమ్మ పండుగలను ప్రజలు అంగరంగా వైభవంగా జరుపుకుంటున్నారని, బతుకమ్మ పండుగకు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి హరీష్ రావు విజ్ఞప్తి చేశారు. పండుగ పూట గ్రామాల్లో చెత్త ఎత్తడానికి, ట్రాక్టర్లలో డీజిల్ పోయడానికి డబ్బులు లేవన్నారు.వానాకాలానికి ముందు నాలాలన్నీ క్లీన్ చేయాలని, గతంలో కెసిఆర్ నాయకత్వంలో తలసాని శ్రీనివాస్ యాదవ్, కేటీఆర్ హైదరాబాద్ నగరంలో నాలాలన్నీ క్లీన్ చేయించేవారని, రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖ మంత్రిగా ఉంటూ బస్తీలను పట్టించుకోవడం లేదని, నాలాలు క్లీన్ చేయకపోవడం వల్ల నాలాల నుండి వరద వచ్చిందన్నారు. ఈ వరదలతో ఇంట్లో ఉన్నటువంటి నిత్యావసర వస్తువులు కూడా కొట్టుకుపోయాయని, తినడానికి కూడా ఇబ్బంది పడే పరిస్థితి వచ్చిందని, రేవంత్ ప్రభుత్వం ఒక్క రూపాయి సహాయం కూడా వరద బాధితులకు చేయలేదని ధ్వజమెత్తారు. హైదరాబాద్ నగరంలో 8 మంది నాలాల్లో కొట్టుకుపోయి చనిపోయారని, ఆ చావులకు కారణం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం కాదా? అని హరీష్ రావు ప్రశ్నించారు.

## గాజులరామారంలో 275 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నాం: రంగానాథ్



**హైదరాబాద్:సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలను తొలగిస్తున్నామని హైడ్రా కమిషనర్ రంగానాథ్ తెలిపారు. రెవెన్యూ అధికారులు, పోలీసుల సాయంతో ఆక్రమణలు తొలగించామని, రూ.13 వేల కోట్లకు పైగా విలువు ఉన్న 275 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నవారిలో రాజకీయ నేతలు, ఉన్నతాధికారులు ఉన్నారని వెల్లడించారు. 40 ఎకరాల్లో పేదలు నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని, అధికారులతో స్థానిక నేతలు కుమ్మక్కై పేదల స్థలాలు విక్రయించారని, ఆరు నెలల్లో ఐదుసార్లు స్థానికులతో హైడ్రా, రెవెన్యూ అధికారులు మాట్లాడారని, కబ్జాలను తొలగించి ప్రభుత్వ భూములను వెనక్కి తీసుకుంటున్నామని రంగానాథ్ వివరించారు. పేదలు నివసిస్తున్న ప్రాంతాలను హైడ్రా తొలగించడంలేదని, వాణిజ్య షెడ్లు, కాంపౌండ్ గోడలు, గదులు నిర్మించిన వాటిని తొలగించామని, కబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూమిని వెనక్కి తీసుకొని కంచె ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ధనవంతులకు ఇచ్చిన కొన్ని పట్టాలు నకిలీవని తేలిందన్నారు.

## నాగార్జున సాగర్‌కు పోటెత్తిన వరద.. 26 గేట్లు ఎత్తివేత

**నల్లగొండ, 21(పిసిడబ్ల్యూ న్యూస్):** నల్లగొండ జిల్లాలోని నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. దీంతో ప్రాజెక్టు నిండు కుండలా మారింది. సాగర్ 26 గేట్లు ఎత్తి దిగువకు విడుదల చేశారు. దీంతో కృష్ణమ్మ ఆంధ్రా వైపు పరుగులు పెడుతుతోంది.సాగర్ జలాశయం ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో 2,58,272 క్యూసెక్కులుగా ఉంది. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 587.40 అడుగులుగా ఉంది. సాగర్ పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు, ప్రస్తుత నీటి నిల్వ 305.74 టీఎంసీలుగా ఉంది.

## నా కుటుంబ నుంచి నన్ను దూరం చేసిన వాళ్లని వదలను: కవిత



**సిద్ధిపేట:సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** చింతమడకలో బతుకమ్మ వేడుకలకు మాజీ ఎమ్మెల్సీ కవిత హాజరయ్యారు. ఈ వేడుకల్లో కవిత భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. ఈ ఏడాది ప్రత్యేక పరిస్థితిలో ఇక్కడకు వచ్చాను అని అన్నారు. "ఉద్యమం మొదలయ్యాక కెసిఆర్ ఇక్కడికి మరొకరిని తెచ్చిపెట్టారు. కొందరు సిద్ధిపేట.. చింతమడక తమ సొంత ప్రాపర్టీలా వ్యవహరిస్తున్నారు. చింతమడక చిరుతపులులను కన్న నేల. రాజకీయంగా ఆంక్షలు పెడితే మళ్లీ ఇక్కడకు వస్తా. కెసిఆర్‌కు మచ్చ తెచ్చే పనులు కొందరు చేశారు. ఇదే విషయం నేను చెబితే నన్ను బద్నాం చేశారు. నా కుటుంబం నుంచి నన్ను దూరం చేసిన వాళ్లను వదలను. ఈ గడ్డ ఎవరి జాగీరూ కాదు.. ఆంక్షలు పెడితే మళ్లీ మళ్లీ వస్తా" అని కవిత అన్నారు.

# జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యేపై అసత్యపు ఆరోపణలు మానుకోవాలి




**● జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య**

**చిట్యాల సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమాలను చూస్తే ఈ నియోజకవర్గంలో ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యేగా పని చేసినటువంటి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఈ నియోజకవర్గంలో ఎంత అభివృద్ధి చేసినావో ప్రజలకు తెలుసు నీ స్వలాభమే స్వార్థంగా కోట్లాది రూపాయలు సంపాదించి నీవు చేసిన దందాలు ఈ నియోజకవర్గ ప్రజలు అప్పుడే మర్చిపోలేదని అన్నారుపోయిన ఎన్నికల్లో ఈ నియోజకవర్గ ప్రజలు నీకు తగిన గుణపాఠం చెప్పి ఓడించినా కూడా బుద్ధి రాక మతిభ్రమించి మాట్లాడుతున్నావ్ మా ఎమ్మెల్యే గారికి ఇసుక మాఫియా లే లేనప్పుడు పంపకాలు ఎక్కడివి నీవు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఇసుక మాఫియా ,బొగ్గు మాఫియా ,భూ అక్రమణాల పంపకాలు వాటాలు తీసుకున్నది నీకు అలవాటు ఉన్నది ..ప్రభుత్వ భూములు, పేదల భూములు లాక్కొని వందల ఎకరాలను వశపరచుకున్న నీవు నీ యొక్క అక్రమ దందాలు ఇసుక మాఫియా ,బొగ్గు మాఫియా ,పెట్రోల్ మాఫియా ఈ దందాలలో ఎన్నో కేసులను ఎదుర్కొని జైలుకు పోయి వచ్చినది ప్రజలందరికీ తెలుసు అన్నారుమా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును విమర్శించే నైతిక హక్కు నీకు లేదు రాబోయే రోజులలో ఈ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధిలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని తపిస్తున్నాడు. ఈ నియోజకవర్గంలో ప్రజలందరూ గమనిస్తున్నారు కావున ఇప్పటికైనా విమర్శలు మానుకొని చౌకబారు మాటలు మానుకొని అభివృద్ధి కోసం కలిసి రావాలని కోరుకుంటున్నాం లేనిచో తగిన బుద్ధి చెప్పాల్సి వస్తదని హెచ్చరిస్తున్నాం . అని అన్నారు ఈ కార్యక్రమంలో చిట్యాల టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, సరిగోముల సదయ్య, గుర్రం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

# కొంగల వాటర్ ఫాల్స్‌లో ఒకరు మృతి





**వాజేడు, సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా వాజేడు మండలంలోని కొంగల గ్రామ సమీపంలో ఉన్న దుషపాటి లొద్ది జలపాతంలో హైదరాబాద్ కు చెందిన బీటెక్ విద్యార్థి మహాన్వెస్ నీటిలో మునిగి మృత్యువాత పడ్డాడు. ఆదివారం సెలవు దినం కావడంతో ఉదయం 6 గంటలకే స్నేహితులతో కలిసి జలపాతాన్ని సందర్శించడానికి వెళ్లారు. ఈతకొలనుకు ఆనుకొని ఉన్న ఒక ఎత్తైన బండపై నిల్చోని ఫొటోస్ దిగుతుండగా ప్రమాదశత్తు జారీ నీటిలో మునిగాడు. అది గమనించిన స్నేహితులు కాపాడడానికి ప్రయత్నించిన అది సాధ్యపడలేదు. చివరికి నీటిలో మునిగాడు. ఈ విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు,వాజేడు ఎస్సై జాలర్ల సహాయంతో సుమారు రెండు గంటలు శ్రమించి మృతుని బయటికి తీశారు. అసలైతే ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఫారెస్ట్ అధికారులు ఎవరిని లోపలికి అనుమతించరు. కాని ఇది గమనించిన కొందరు ఉదయం 6 గంటల సమయానికే జలపాతానికి సందర్శించడానికి వెళ్తున్నారు. అంతే కాకుండా ఫారెస్ట్ సిబ్బంది లోపలికి అనుమతించకున్న పంట పొలాల గుండా వెళ్లి ప్రమాదాలు కొనితెచ్చుకుంటున్నారు.


## విరించి ఆసుపత్రిలో ఆర్థికంగా బలహీన వర్గ ప్రజలకు

# ఆర్థిక రాయితీ సౌకర్యం


**● "ఆరోగ్యం అనేది హక్కు మాత్రమే కాదు, అది ప్రతి ఒక్కరి మౌలిక హక్కు**

**● విరించి హాస్పిటల్స్ చైర్ పర్సన్ మాధవిలత కొంపెల్ల**

విరంచి హాస్పిటల్ ఫోటో ( ఫైల్ )




**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ లోని బంజారాహిల్స్ రోడ్ నెంబర్ వన్ లో విరించి ఆసుపత్రి, పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితుల కనుగుణంగా ఒక ప్రత్యేకమైన ఆరోగ్య వెసులుబాటును అందుబాటులోకి తీసుకురావడంలో ఒక ముఖ్యమైన ముందడుగు వేసింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బలహీన వర్గ ప్రజలకు ఆర్థిక రాయితీ సౌకర్య వెసులుబాటును ముఖ్య అతిథిగా విచ్చేసిన విరించి హాస్పిటల్స్ చైర్ పర్సన్ మాధవిలత కొంపెల్ల ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాధవిలత మాట్లాడుతూ వార్షిక ఆదాయం 48 లక్షల కంటే తక్కువ కలిగిన కుటుంబాలకు ప్రపంచ స్థాయి వైద్య సేవలను చౌకగా అందించడమే ఈ వెసులుబాటు యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఆసుపత్రి అవుట్ పేషెంట్ యొక్క అన్ని సేవలలో 80% వరకు రాయితీతో డాక్టర్ సంప్రదింపులు, పరీక్షలు అందించబడతాయి. ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ వంటి ప్రభుత్వ పథకాలకు అర్హత లేని కుటుంబాలు, ఇన్సూరెన్స్ లేని వారు ఈ వెసులుబాటు ద్వారా ఆరోగ్య లబ్ది పొందవచ్చు అని అన్నారు. "ఆరోగ్యం అనేది హక్కు మాత్రమే కాదు, అది ప్రతి ఒక్కరి మౌలిక హక్కు" అని, ఆధునిక చికిత్సలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా విరించి ఆసుపత్రి అనేక కుటుంబాలకు వైద్య సేవలు మాత్రమే కాకుండా సామాజిక సమానత్వం, వైద్య సేవలపై విశ్వాశాన్ని పెంపొందిస్తోందాని అన్నారు. ఈ వెసులుబాటు ద్వారా పరీక్షలు, కన్సల్టేషన్లు, ఔషధాలు నిర్ధారించిన రాయితీతో, అందుబాటు ధరకి అందించడమే మా లక్ష్యం అని అన్నారు. "హెల్త్ కేర్ ఫర్ ఆల్' అనే నినాదంతో విరించి ఆసుపత్రి ప్రజలకు సేవనందిస్తుందని అన్నారు. ప్రైవేట్ ఆరోగ్య రంగంలో ఇది ఒక కొత్త ప్రమాణంగా నిలుస్తుందాని ఆశ భావాన్ని వ్యక్తం చేశారు. ఆసుపత్రి యాజమాన్యం నిరంతరం అభిప్రాయ సేకరణ, చికిత్సా ఫలితాలను పరిశీలిస్తూ ఈ ప్రణాళికను మరింత సమర్ధవంతంగా మార్చుడానికి కట్టుబడి ఉందాన్నారు. దీని లక్ష్యం కేవలం చికిత్స అందించడమే కాకుండా పేద, వెనుకబడిన వర్గాలకు దీర్ఘకాలిక ఆరోగ్యాన్ని, సంక్షేమాన్ని అందించడం లక్షంగా ముందంజ వేస్తుందాని అన్నారు. ఈ ఈ సౌకర్యం ప్రారంభం వీరించి ఆసుపత్రి చేపట్టిన సామాజిక బాధ్యతలో మరో మైలురాయిగా నిలిచిందాని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎవరి చికిత్సకు అడ్డంకిగా మారకుండా చేయడమే ఆసుపత్రి యొక్క నిజమైన ప్రతిజ్ఞ అని ఈ కొత్త ఆర్థికంగా బలహీన వర్గకు ఇదొక వరంగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సత్య వేదుల, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ వై. కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.




ప్రసంగిస్తున్న మాధవి లత

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు

# ప్రతీక బతుకమ్మ వేడుకలు

**● సీనియర్ జర్నలిస్టు జూలూరు పుండరీ చారి**






**అంబర్ పేట సెప్టెంబర్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ వేడుకలు ప్రతీకగా నిలిచాయని సీనియర్ జర్నలిస్టు జూలూరు పుండరీ చారి అన్నారు. అంబర్ పేట డివిజన్ పటేల్ నగర్ రాజయ్య గల్లీలో ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈనెల 28న ఎల్బీ స్టేడియంలో జరగనున్న బతుకమ్మ వేడుకలు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సంపాదించనున్నాయని ఆయన తెలిపారు. భారతీయ ఆధ్యాత్మికత ప్రపంచానికి మారదర్శకంగా నిలిచిందన్నారు. ఈ బతుకమ్మ వేడుకల్లో మహిళలు జూలూరు శ్రీదేవి, హిందువు, శారద,రజిని, రేణుక. జూలూరు పావని, జూలూరు కావ్య శ్రీ, లహరి, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

# పూలవనంగా మారిన కుర్మపల్లి...

**- ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన ఉత్సవాలు**

**- బతుకమ్మ పాటలు, ఆడబిడ్డల కోలాటాలతో సందడిని సంతరించుకున్న కుర్మపల్లి**





**హుజురాబాద్,సెప్టెంబర్21(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా ఆడబిడ్డలు ఆనందోత్సవాల మధ్య జరుపుకునే బతుకమ్మ ఉత్సవాలు ఆదివారం ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమయ్యాయి. మహిళల భక్తిశ్రద్ధల పూజలతో బతుకమ్మ సంబరాలు మొదలయ్యాయి. బతుకమ్మ పండుగ సందర్భంగా హుజరాబాద్ మండలం చెల్పూర్ శివారులోని కుర్మపల్లి గ్రామం పూలవణాన్ని సంతరించుకుంది. కుర్మపల్లిలో చిన్నారులతో మొదలుకొని మహిళలంతా బతుకమ్మ ఆటపాటలతో, కోలాట నృత్యాలతో గ్రామంలో తెలంగాణ సంస్కృతి ఉట్టి పడింది. తీరొక్క రంగురంగుల పూలు, గునుగుతో ఎంతో అందంగా బతుకమ్మలను పేర్చి, పిల్లల నుంచి మొదలుకొని మహిళల వరకు అందరూ సంతోషంగా జరుపుకుంటున్నారు. తొమ్మిది రోజుల బతుకమ్మ పండగలో తొలి రోజు ఉత్సవాన్ని 'ఎంగిలి పువ్వు' లేదా చిన్న బతుకమ్మను మహిళలు ఎంతో సంబురంగా జరుపుకున్నారు. మహిళలకు ఎంతో ఇష్టమైన, ఆనందాన్ని ఇచ్చే బతుకమ్మ వేడుకలతో కుర్మపల్లెలో పండుగ వాతావరణం కనిపించింది.

# తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోసిన బాపూజీకి మాదిరి ప్రిథ్వీరాజ్ నివాళి







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, MDR ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ పటాన్‌చెరు బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ, "బాపూజీ తెలంగాణ కోసం జీవితాంతం పోరాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం రావడంలో ఆయన చూపిన త్యాగం, ధైర్యం, క్రమశిక్షణ ప్రతి తరానికి స్ఫూర్తిదాయకం. తెలంగాణ ప్రజలందరూ ఆయనకు రుణపడి ఉన్నారు" అని అన్నారు. అలాగే, నేటి యువత ఆయన ఆలోచనలు, పోరాట స్ఫూర్తిని అనుసరించి తెలంగాణ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. "బాపూజీ ఆశయాలను నెరవేర్చే దిశగా పేదల అభ్యున్నతికి, సమాన హక్కుల కోసం మనం కృషి చేయాలి" అని ప్రిథ్వీరాజ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వంగరి అశోక్, రఘు రాములు, పశుపతి, జిత రాములు, నన్నవారం వరప్రసాద్, జిట్ల ధరమ్ చంద్, వేముల లక్ష్మణ్, మధు, గీత వెంకట్, ఆందోలే భాస్కర్, దుర్గం కృష్ణం తదితర స్థానిక నాయకులు పాల్గొని బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనకు నివాళులర్పించారు.



# వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం




**గంగాధర సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ లో ఈరోజు వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆర్ఎస్ఎస్ విభాగ్ సహకార్యవహ కొంపల రాజన్న పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్. గంగాధర శాఖ ఆధ్వర్యంలో స్థానిక కాలేజీ గ్రౌండ్లో లో విజయదశమి ఉత్సవం జరిగింది. కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొని ఆయన ప్రసంగించారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వాసాల వెంకటేశం Rt MPDO పాల్గొన్నారు.

# మార్క్ ఫెడ్ గ్రౌండ్‌లో రాంలీలా కార్యక్రమం బ్రహ్మాండంగా చేద్దాం...

**- స్థానికులు వాకర్స్‌తో కలిసి ఏర్పాట్లు పరిశీలించిన సుడా చైర్మన్**





**కరీంనగర్, సెప్టెంబర్21(పీసీడబ్ల్యూన్యూస్):** గత పదిహేను సంవత్సరాలుగా మార్క్ ఫెడ్ గ్రౌండ్ లో జరుగుతున్న రాంలీలా కార్యక్రమాన్ని ఈ సంవత్సరం కూడా బ్రహ్మాండంగా నిర్వహిద్దామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఏర్పాట్లు స్థానిక మాజీ కార్పొరేటర్లు మల్లికార్జున రాజేందర్,బోనాల శ్రీకాంత్, దిండిగాల మహేష్,వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రమోద్ రావు,గంధం శ్రీనివాస్ గౌడ్,హరీష్ గౌడ్ తదితరులతో కలిసి ఉదయం వాకర్స్ తో కలిసి ఏర్పాట్లు పరిశీలించారు. గతంలో చేసిన వారి అనుభవాలు తీసుకొని సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి అందరితో కలిసి ఈ కార్యక్రమం విజయవంతం చేద్దామని నరేందర్ రెడ్డి అన్నారు. సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గారు ఈ రోజు ఉదయం మార్క్ ఫెడ్ గ్రౌండ్ లో మార్నింగ్ వాక్ చేశారు. ప్రజలతో కలసి నడుస్తూ ఆరోగ్యకరమైన జీవన శైలి ప్రాముఖ్యతను ఆయన వివరించారు. చైర్మన్ మాట్లాడుతూ రోజువారీ నడక శరీరానికి ఆరోగ్యాన్ని, మనసుకు ప్రశాంతతను ఇస్తుందిఅని అన్నారు గ్రౌండ్ లో సమస్యలు చైర్మన్ కి విన్నపించుకున్నారు వారి సమస్యలు వెంటనే పరిష్కారిస్తారు అని హామీ ఇచ్చారు అనంతరం షాల్వా తో సన్మానించారు మార్నింగ్ వాక్ సమయంలో నాయకులు,కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో అన్న ప్రసాదం కార్యక్రమం

**పితృ అమావాస్య సందర్భంగా అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో...**






**గంగాధర సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా కరీంనగర్ పట్టణంలో గాంధీరోడ్ ఎస్ఆర్ఆర్ కాంప్లెక్స్ చౌరస్తా వద్ద భక్తిపూర్వకంగా అన్నప్రసాదం పంపిణీ చేశారు. సుమారు 500 మంది దినసరి కూలీలు, చిరు వ్యాపారులకు సమితి సభ్యులు మరియు దాతల సహకారంతో అన్నదానం నిర్వహించబడింది. ప్రతి అమావాస్య రోజున ఇలాంటి సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు కైలాస కిషోర్, గుండ రవి, వేణు, జి. శివ, జిల్లా జగదీష్, థాటి పల్లి సుబాష్, వెంకటేశం ముప్ప, సామ మహేష్, పి. విజయ్ మరియు మిత్రబృందం చురుకుగా పాల్గొన్నారు. అలాగే వాసవి క్లబ్ కాపుల్స్ కరీంనగర్ అధ్యక్షుడు జిల్లా జగదీష్, గణేష్ నగర్ ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం సభ్యులు గుండ రవి, ప్రముఖ వ్యాపారులు, అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు సహా సుమారు 60 మంది దాతలు ఈ సేవా కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. జై శ్రీరామ్, జై హనుమాన్, జై వాసవి నినాదాలతో కార్యక్రమం భక్తి శ్రద్ధలతో కొనసాగింది.

# ఆర్ఎస్ఎస్ ప్రారంభమై 100 సంవత్సరాలు...

**• తెలంగాణ ప్రాంత కార్యకారిణి సభ్యులు బూర్ల దక్షిణామూర్తి...**





**కరీంనగర్ జిల్లా, సెప్టెంబర్21(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రారంభమై వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న శుభసందర్భంలో ఉన్నామని తెలంగాణ ప్రాంత కార్యకారిణి సభ్యులు బూర్ల దక్షిణామూర్తి అన్నారు. ఆదివారం రోజున అయోధ్యపురి మండలం గణేష్ నగర్ బస్తీ విజయదశమి ఉత్సవం కరీంనగర్ లోని అతిథి బాంకెట్ హాల్లో జరిగింది. ఈ ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ఆదరణీయ బూర్ల దక్షిణామూర్తి జీ మాట్లాడుతూ సంఘం ప్రారంభించి 100 సంవత్సరాలు పూర్తి అయిందన్నారు. డాక్టర్ హెగ్డేవార్ 16 మంది బాలలతో నాగపూర్ కేంద్రంగా సంఘం ప్రారంభించి పెద్ద పెద్ద నగరంలో 50 శాఖల వరకు విస్తరించి దేశంలో అన్ని ప్రాంతాల్లో ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలు ప్రారంభమయ్యాయన్నారు. ముఖ్యంగా ఆర్ఎస్ఎస్ స్థాపన జరిగిన 15 సంవత్సరాల తరువాత మాధవరావు సదాశివ గోల్వాల్కర్ తర్వాత బాధ్యతలతో దేశంలోని అన్ని జిల్లాల స్థాయి వరకు సంఘ శాఖలు విస్తరించాయన్నారు. అందరినీ ఏకీకృతం చేయడమే లక్ష సాధనగా ఈ వంద సంవత్సరములలో భాగంగా పంచ పరివర్తన్ దేశానికి ఎంతో అవసరమని భావించి ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా మొదటగా సామాజిక సమరసత, ప్రకృతి పర్యావరణ, కుటుంబ ప్రబోధన్, పౌర విధులు, స్వదేశీ వివరిస్తూ హిందువులకు సంస్కృతి, సంస్కారాలు తెలియజేసేలా ప్రోగ్రాములు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతి పౌరుడు దేశ బాధ్యతలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం అందరికీ "షమ్మీ బంగారం" అందించి ప్రసాద వితరణ చేపట్టారు. ఈ ఉత్సవములో మాననీయ జిల్లా సంఘచాలక్ సీఏ నిరంజనా చారి తో పాటు ఘనవేష ధారి 56 స్వయం సేవకులు మాతలు, బాలలు, దాదాపు145 మంది పాల్గొన్నారు.

# ఆస్ట్రేలియాలో బతుకమ్మ వేడుకలకు హాజరవుతున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదని నియోజకవర్గం గంగాధర మండలం తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ క్వీన్స్ లాండ్ ఆధ్వర్యంలో ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్స్ నగరంలో ఈనెల 27వ తేదీన నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకలకు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం హాజరవుతున్నారు. తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ క్వీన్స్ లాండ్ సభ్యులు గత వారం రోజుల క్రితం గంగాధర లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను కలిసి బతుకమ్మ వేడుకలకు ఆహ్వానించారు. అసోసియేషన్ సభ్యుల ఆహ్వానం మేరకు ఈనెల 22వ తేదీన రాత్రి హైదరాబాద్ నుండి ఆస్ట్రేలియా బయలు బయలుదేరుతున్నట్లు, ఈనెల 27వ తేదీన బతుకమ్మ సంబరాల్లో పాల్గొని, 28వ తేదీన తిరిగి స్వదేశానికి తిరుగు ప్రయాణం అవుతున్నట్లు తెలిపారు.

# జమాతే ఇస్లామీ హింద్ జాతీయ అధ్యక్షుడిని కలిసిన గులాం అహ్మద్..




**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పర్యటనకు వచ్చిన జమాతే ఇస్లామీ హింద్ జాతీయ అధ్యక్షుడు సాధతుల్లా హుస్సైనిని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం ఓ కాన్ఫరెన్స్ హాల్లో విఐపి మీట్ సందర్భంగా కరీంనగర్ జిల్లాకు సంబంధించి, సమకాలిన రాజకీయ, ఆర్థిక, ధార్మిక అంశాలపై కూలంకషంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ జమాతే ఇస్లామీ హింద్ నిర్వహించే ఆధ్యాత్మిక, ధార్మిక కార్యకలాపాలలో ఎంఐఎం పార్టీ జమాతే ఇస్లామీ హింద్ కు మద్దతుగా ఎప్పుడూ నిలబడుతుందన్నారు. రాబోయే రోజుల్లో జమాతే ఇస్లామీ హింద్, ఎంఐఎం పార్టీకి కరీంనగర్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల్లో మద్దతుగా ఉండాలని కోరారు. ఇటీవలే ఎంఐఎం పార్టీ కరీంనగర్ కార్యాలయంలో జమాతే ఇస్లామీ హింద్ నిర్వహించిన జల్సా సిరతున్నబి నబి ఆధ్యాత్మిక సదస్సు విజయవంతమైనందుకు గులాం అహ్మద్ హుస్సేన్ ను జమాతే ఇస్లామీ హింద్ జాతీయ అధ్యక్షుడితో పాటు రాష్ట్ర, జిల్లా నాయకులు అభినందించారు.

# పలువురి మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**చిట్యాల సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలంలోని వివిధ గ్రామాలలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కొత్తపేట గ్రామంలో జాలిగాపు కొమురయ్య. చిట్యాల గ్రామంలో పెరుమాండ్ల కృష్ణ. అందుకు తండాలో దాసరపు రాజయ్య. నైన్ పాక లో వావిళ్ళ రాములు. మంద రాజక్క. భిక్కనూరి లచ్చక్క. వివిధ కారణాలతో మృతి చెందారు.. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వారి చిత్ర పటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు వారి వెంట కాంగ్రెస్ నేతలు.. చిట్యాల మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి మండల జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కృష్ణయ్య మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య. చిట్యాల గ్రామ కమిటీ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ సీనియర్ నాయకులు చిలుకల రాయకుమురు పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# మహదేవసేవా సమితి ఆధ్వర్యంలో అన్న ప్రసాదం కార్యక్రమం

**• అమావాస్య సందర్భంగా మహాదేవ సేవా సమితి ఆధ్వర్యంలో...**






**గంగాధర సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణంలో న్యూతెలంగాణ సైకిల్ స్టోర్ వద్ద అన్నప్రసాదం పంపిణీ కార్యక్రమం. సుమారు 700 మంది వరకు భోజనాలు చేశారు. ప్రతి అమావాస్య రోజున సభ్యులు మరియు దాతల సహకారంతో అన్నదానం నిర్వహించబడుతుంది. మరియు ప్రతి పౌర్ణమి రోజున ఇలాంటి సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా కరీంనగర్ పట్టణంలో పుర ప్రముఖుల్ని సన్మానించడం కూడా జరిగింది ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు మిర్చి రాజు బాలకృష్ణ ఉప్పల రమేష్ గుడిసె శ్రీధర్ తొడుపునూరి చంద్రశేఖర్ తొడుపునూరి రాకేష్ సురేష్ చిట్టిమల్ల సంతోష్ రవి శంకర్ మరయు మిత్రులు పాల్గొన్నారు

# తోట సాగర్‌ను పరామర్శించిన కేంద్రమంత్రి బండి సంజయ్...



**కరీంనగర్, సెప్టెంబర్21(పీసీడబ్ల్యూ న్యూస్):** బిజెపి నాయకుడు, ఏడవ డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ తోట సాగర్ ఇటీవల మైల్డ్ హార్ట్ స్ట్రోక్ తో అనారోగ్య బారిన పడ్డారు. ఆ సమయంలో ఢిల్లీలో ఉన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ తోట సాగర్ అనారోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని ఫోన్లో మాట్లాడిఆందోళన చెందవద్దని, ధైర్యంగా ఉండాలని నేనున్నాననే భరోసాను తోట సాగర్ కు కల్పించారు. అయితే ఆదివారం రోజున తోట సాగర్ ఇంటికి నేరుగా కేంద్రమంత్రి బండి సంజయ్ వెళ్లి పరామర్శించారు. పరామర్శించిన వారిలో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, బిజెపి ఈస్ట్ జోన్ నాయకులు, హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రముఖులు, పెద్దలు తదితరులు కార్యకర్తలు ఉన్నారు.

# బతుకమ్మ పండుగ




**ములుగు జిల్లా , సెప్టెంబర్21(పీసీడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం బతుకమ్మకు ప్రత్యేక స్థానం ఉంది. చిన్న, పెద్ద తేడా లేకుండా తీరక్క పువ్వుతో అందంగా బతుకమ్మను పేర్చుతూ తొమ్మిది రోజులపాటు ఆనందంగా ఆడుకొనే బతుకమ్మ పండుగ నేటి నుంచి ప్రారంభం కానుంది. ఎటు నాగారం లోని బతుకమ్మను ఆడేందుకు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేయగా, మహిళలు బతుకమ్మలతో వెళ్లి బాల్య మిత్రులను కలిసి నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటారు

## కేంద్ర ప్రభుత్వం రైతులుపై ఎరువుల భారం పెట్టడం బాధకరం.

**వేంపల్లె సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ఎరువుల ధరలను పెంచి రైతులపై ఎరువుల భారం పెట్టడం బాధకరమని వైసీపీ రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రసాయనిక ఎరువుల బస్తా పై రూ 50 పెంచుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉందని చెప్పారు. రాష్ట్రంలో రబీ సీజన్ మొదలై వర్షాలు పడుతుంటే పంట సమయానికి రైతులపై మళ్లీ ఎరువులు రేట్లు పెంచడం దారుణమని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులపైన కపట ప్రేమ చూపిస్తున్నట్లు చెప్పారు. రైతులు పండించిన పంటలకు ఒక ప్రక్క గిట్టుబాటు ధర లేక అల్లాడిపోతుంటే మరో ప్రక్క కేంద్ర ప్రభుత్వం ఎరువుల ధరలను పెంచడం శోచనీయం అన్నారు. పిఎం కిసాన్ డబ్బుల కోసం ప్రధాని ఇలా ప్రతి సారి ఎరువుల ధరలను పెంచడం దారుణమని చెప్పారు. రైతులు అప్పుల ఊబిలోకి కూరుకు పోతున్నట్లు చెప్పారు. కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర మంత్రులతో చర్చించి రసాయనాక ఎరువులు ధరలు తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## గురజాడ అడుగుజాడ ఆదర్శం

### - ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి



**వేంపల్లె సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** గురజాడ అప్పారావు నవయుగ వైతాళికుడని, ఆయన అడుగు జాడలు ఆదర్శణీయమని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కన్యాశుల్కం, గిరీశం, బుచ్చమ్మ, మధురవాణి నాటకాలు సజీవ పాత్రలన్నారు. పుత్తడిబొమ్మ, పూర్ణమ్మ, ముత్యాల సరాలు, సుభద్ర, నీలగిరి పాటలు గురజాడ ప్రతిభకు ఆనవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సంఘ్ మాజీ నేత చంద్రశేఖర్ రెడ్డి, ఎస్బిఐ విశ్రాంత ఉద్యోగి శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, రామకృష్ణ, అమర్, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి మిస్సింగ్ కేసు ఛేదించిన పోలీసులు

### వెంగలాంపల్లి చెరువులో మృతదేహం వెలికితీత



**పత్తికొండ సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** తన భర్త కనిపించడం లేదని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు నమోదు చేసుకున్న పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టి చివరకు కేసులు సేదించారు. ఆదివారం సాయంత్రం కేసు వివరాలను సీఐ జయన్న వెల్లడించారు. ఉమ్మడి కర్నూల్ జిల్లా ప్యాపిలి మండల పరిధిలోని వెంగళంపల్లి చెరువు లో నాలుగు నెలల క్రితం పూడ్చిపెట్టిన పత్తికొండ మండలం చక్రాళ్ళ గ్రామానికి చెందిన పద్మనాభరెడ్డి (37) మృతదేహాన్ని ఆదివారం పత్తికొండ పోలీసులు, స్థానిక పోలీసులతో కలిసి వెలికి తీశారు. పత్తికొండ సిఐ జయన్న పూర్తి వివరాల మేరకు పత్తికొండ మండలం చక్రాళ్ళ గ్రామానికి చెందిన పద్మనాభరెడ్డి ని గత మే నెలలో లంకాయ పల్లి రాజశేఖర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, జానకి తిలక్ వర్మ రెడ్డి లు, కిరాయి హంతకులు గంప అయ్యన్న, రాజేష్, ఎద్దులదొడ్డి శ్రీరాములు, ప్రసాద్ తో హత్య చేయించి, పద్మనాభ రెడ్డి మృతదేహాన్ని వెంగలాంపల్లి చెరువులో పూడ్చి పెట్టడం జరిగిందని, ఈ విషయమై మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు పద్మనాభ రెడ్డి హత్యకు గురైనట్లు తమ దర్యాప్తులో బయటపడిందన్నారు.ఈ మేరకు ఆదివారం పత్తికొండ సిఐ జయన్న, తహసిల్దార్ హుస్సేన్ సాహెబ్, అసిస్టెంట్ ఫోరెనిక్స్ అధికారి హరికృష్ణ, ప్యాపిలి ఎస్సై మధుసూదన సమక్షంలో అస్తిపంజర భాగాలను వెలికి తీయడం జరిగిందని విలేకరులకు తెలిపారు. ముద్దాయిలను జుడిసిఎల్ వేసేటప్పుడు హాజరు పరిచి రిమాండ్ కు తరలించామన్నారు.

# చిట్కుల్ గ్రామంలో జలమయమైన కాలనీలు



### పట్టించుకోని పాలకులు అధికార యంత్రాంగం.

### సమస్య పరిష్కరించకపోతే ప్రజాప్రయోజన వ్యాజ్యం హైకోర్టులో వేస్తామని హెచ్చరిక

### నవభారత్ నిర్మాణ యువసేన అధ్యక్షులు మెట్టు శ్రీధర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో గల చిట్కుల్ గ్రామంలో ఉన్నటువంటి రాఘవేంద్ర, పార్థ వెంచర్లలో ఉన్న కాలనీలలో చెరువులో నుంచి అలుగు పారి భారీ ఎత్తున నీరు ఇళ్లలోకి వచ్చింది. దీంతో అక్కడి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కురిసిన రెండు రోజులకి కాలనీలో నీళ్లు రావడం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. ఈ సందర్భంగా నవభారత్ యువసేన అధ్యక్షులు మెట్టు కుమార్ మాట్లాడుతూ అధికారులు గాని నాయకులు గాని ఎవరు వచ్చినా తూతూ మంత్రంగా తాత్కాలికంగా నీటిని పక్కనే ఉన్న నక్క వాగులో చేరే విధంగా కాలువ పూడిక తీశారు. కానీ ఈ సమస్యకి పూర్తిస్థాయిలో పరిష్కారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఒకప్పుడు ఇక్కడ పంటలు వందుతుంది పొలాలు ఉండే కానీ కొందరు కబ్జా కోర్లు వారి వారి స్వలాభం కోసం కబ్జాలు చేసి రాత్రనక పగలనక కాయ కష్టం చేసి డబ్బులు కూడా పెట్టుకున్న ప్రజలకు వాటిని అమ్మి కబ్జాకోరు లబ్ధి పొందారు గానీ డబ్బులు పెట్టి కొనుక్కున్న ప్రజలు మాత్రం తీవ్ర ఇబ్బందులు పడుతున్నటువంటి వైనం దీనిపై గత జనవరిలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కి పూర్తిస్థాయిలో సమాచారం తో వినతి పత్రం ఇవ్వడం జరిగింది కానీ ఇప్పటివరకు వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదు అలాగే ఇదే సమస్యపై ఎమ్మార్వోకి, రోడ్లు భవనాల శాఖ వారికి సమస్యను వివరించినా కూడా ఎలాంటి ప్రయోజనాలు లేకుండా పోయింది ఐదు సంవత్సరాలుగా ఈ ప్రజలు అకారణంగా వస్తున్నటువంటి వరదలకి ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. రాజకీయ నాయకులు వస్తూనే ఉన్నారు పోట్లాడుకొని పోతూనే ఉన్నారు సమస్య మాత్రం అక్కడే ఉంది ప్రభుత్వ అధికారులు పట్టించుకోక పాలకులు పట్టించుకోక మరి ప్రజల సమస్యలు తీర్చేది ఎవరు? ఎన్నోసార్లు కలెక్టర్ దృష్టికి కూడా ఈ సమస్యను తీసుకెళ్లడం జరిగింది. వారి దగ్గర నుంచి కూడా సానుకూల స్పందన మాత్రం కరువైంది మరి ప్రజలకు దిక్కెవరు ఈ సమస్య గనక పరిష్కరించకపోతే ప్రజా ప్రయోజన వ్యాజ్యం ఆర్టికల్ 226 కింద రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో కేసు వేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఇదే కార్యక్రమంలో స్థానిక ప్రజలు మాట్లాడుతూ ఎలక్షన్లు వచ్చినప్పుడు నాయకులు వచ్చి ఓట్లు అడుగుతున్నారు. ఓట్లు వేయించుకొని ఎలక్షన్లలో విజయం సాధించి ఆ తర్వాత ఇక్కడి ప్రజలను పట్టించుకోవడం మానేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే స్థానిక కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ ఈ సమస్యపై సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వారికి ఎన్నోసార్లు దరఖాస్తులు ఇచ్చిన ప్రయోజనం లేకుండా పోయింది కానీ ప్రభుత్వ అధికారుల తీరును దుయ్యబట్టరు. కాలనీలోని బాలుడు మాట్లాడుతూ ప్రతిరోజు ఖాళీ స్థలంలో ఆడుకునే వాళ్ళం మేము. ఈరోజు ఆ ఖాళీ స్థలాలు జలమయం అయిపోయినయ్ రోడ్లపైకి నీరు వస్తున్నాయి ఆ నీటిలో పాములు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు అలాగే ఈ నీటిలో తిరగడం వల్ల రేపటి రోజున విష జ్వరాలు వచ్చి అనారోగ్యాల పాలయ్యే అవకాశం ఉంది కావున అధికారులు రాజకీయ నాయకులు త్వరగా దీనిపై చర్య తీసుకొని సమస్య పరిష్కరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో నవభారత నిర్మాణ యువసేన అధ్యక్షులు మెట్టు శ్రీధర్ శ్రీనివాస్ సత్యనారాయణ గోవర్ధన్ రెడ్డి స్థానిక కాలనీ అధ్యక్షులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# దళిత ఐక్య సంఘటన చీఫ్ సురేందర్ వర్ధంతి

### • బౌద్ధ భిక్షువులకు అన్నదానం

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** దళిత ఐక్య సంఘటన చీఫ్ సురేందర్ వర్ధంతి. సందర్భంగా నిజామాబాద్ మోర్తాడ్ మండలం పాలెం గ్రామానికి చెందిన అరె.సురేందర్ అలియాస్ కుమార్ 27వ వర్ధంతి నిమిత్తంగా ఆదివారం బీహార్ రాష్ట్రంలోని ఐతిహాసిక బుద్ధగయాలో బౌద్ధ భిక్షువులకు అన్నదానం చేశారు. తథాగత్ బుద్ధ భగవాన్ సంపూర్ణ జ్ఞానోదయం పొందిన చోట సామాజిక విప్లవ వీరుడు, ఆర్మూర్ దళిత ఐక్య సంఘటన వ్యవస్థాపకులు దివంగత అరె. సురేందర్ పెర అన్నదానం జరిగింది. ఆయన సంక్షిప్త చరిత్రలోకి ... మోర్తాడ్ మండలంలోని తడపాకల ఊరిలో లంబాడిల ఐక్యతకు, నాటు సారా వ్యక్తిరేక ఉద్యమాలు నిర్వహించారు. మద్యపానాన్ని నిషేధించాలని, కమ్మర్ పల్లి నుంచి కామరెడ్డి వరకు ప్రజల్ని చైతన్యపరుస్తూ గ్రామగ్రామాన అవగహన సదస్సులు ఏర్పాటు చేశారు. రబి పంటకు లో-ఓల్టీజీ వల్ల కాలిన మోటార్ కు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, అనేక గ్రామాల్లో ప్రభుత్వ ఖాళీ భూముల్ని భూమిలేని వారికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇల్లు లేని పేద కుటుంబాలకు పక్క గృహాలు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి గృహాలు వచ్చేలా చేసిన ఘనత




కుమార్ కు దక్కింది. అప్పటి ఉమ్మడి ఏపీలో చుండూరు దళితుల ఉచకోతను అలాగే కారంచెడు మరణకాండను వ్యతిరేకించి మరణించిన ఫ్యామిలీలకు న్యాయం జరగాలని సంయుక్త పోరు సల్పారు. అరణ్యంలో జీవనం సాగిస్తున్న లంబాడిలకు ప్రభుత్వ వైద్యులు అన్ని వేళల అందుబాటులో ఉండాలని కోరారు. పేద పిల్లలకు ప్రభుత్వం ఇచ్చే పాఠ్య పుస్తకాలు సరైన సమయంలో అందించాలని, ప్రవేట్ విద్య సంస్థల అధిక పీజులపై ఉద్యమం చేశారు. చిన్నారుల స్కూల్ కాలేజీల్లో బాల బాలికలకు మంచి మరుగు దొడ్లు ఉండాలని కదం తొక్కారు. ఓవైపు కార్మిక కర్షకుల విద్యార్థుల సమస్యలపై వారికి అవగహన కల్పించారు. మరోవైపు ప్రత్యేకంగా దళితులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ఎస్సీ ఎస్టీ సంఘాలను ఏర్పాట్లు చేసారు. ఎన్.టి రామారావు సీఎం హయాంలో మద్యపాన నిషేధ పోరులో ఆయన కీలక పాత్ర పోషించారు. జ్యోతిరావు పూలే లాగా ప్రజల సమస్యలే తన ప్రాణమని, జీవిత భాగస్వామియైన దివంగత మమతను కూడా తన వెంటేనే ఉంచుతూ ఉద్యమంలో మహిళల్ని భాగస్వామ్యం చేశారు. ప్రజల అభిమేరకు ఎంపీటీసీ విజయం సాధించి, వారి మెప్పు పొంది, జిల్లాలో అనేక అభివృద్ధి పనులు చేశారు. మంచి నీటి సమస్యల్ని తీర్చి, ప్రజల గుండెల్లో గూడు నిర్మించుకన్నారు. ప్రజా శ్రేయస్సులను చూసి ఓర్వలేని అనాటి బ్రాహ్మణీకల్ పీపుల్స్ వార్ పార్టీ భీంగల్ ప్రాంత దళనేత వినోద్ కక్షకట్టి కుమార్ ను అతికిరాతంగా కాల్చి చంపాడు. పరిణామం ఈ హత్యను అనేక ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాలు ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాయి. నాటి వార్ పార్టీని పిరికిపంద చర్య అంటూ అన్నివర్గాల జనం జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు బంద్ లు నిర్వహించారు. ప్రజా స్వామ్యంలో అట్టి మహనీయులకు మరణాలు ఉండవు. రేపటి సూర్యకాంతులు మార్గదర్శకులు వీరే అంటూ మానవీయ మహానేత కుమార్ కు బుద్ధ భగవాన్ సంపూర్ణ జ్ఞానోదయం పొందిన చోట ఆలిండియా బుద్ధ సోసైటీ ఉపాధ్యక్షులు సత్యబోధి గారు గత 5ఏళ్ల నుంచి కుమార్ జయంతి, వర్ధంతిలు బౌద్ధ బిక్షువుల సమక్షంలో చేస్తూనేన్నారు. అయితే ఈసారి అన్నదానానికి అంబేద్కరైట్ మేధావి అరె.గంగాధర్ ఆర్థికంగా తనవంతు సహాయం అందించినందుకు కృతజ్ఞతలు. గంగధార్ ఫ్యామిలీ ఆరోగ్యంగా ఉండాలని భిక్షువులు ఆశీర్వాదిస్తూ అన్నదానం నిర్వహించారు.

# గుండెపూడి గ్రామంలో ఘనంగా అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు



### పాల్గొన్న అన్ని పార్టీల నాయకులు ఆడపడుచులు యువకులు ఊర్లో ఉన్న స్నేహితులందరినీ కలిపే పండుగ బతుకమ్మ చిన్న పెద్ద అందరూ కలిసి సంతోషంగా జరుపుకునే పండుగ బతుకమ్మ

**మరిపెడ సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో ప్రతి ఏట జరిగినట్టే ఈసారి కూడా బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి తెలంగాణ సాంప్రదాయ వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలో భాగంగా గ్రామంలో ఎంగిలిపూల బతుకమ్మను గ్రామ మహిళలు, ఆడబిడ్డలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ రంగురంగుల చీరలు, లంగావోణీలు, సంప్రదాయ వస్త్రధారణలో మెరిసిపోతూ సాంస్కృతిక వైభవాన్ని మరింత ఉజ్వలంగా చాటిచెప్పారు. ఈ సందర్భంగా గుండెపూడి గ్రామ పెద్దలు మాట్లాడుతూ పూలతో అద్భుతంగా అలంకరించిన బతుకమ్మలను సగర్వంగా ఎత్తుకొని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లారన్నారు. పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ, చుట్టూ తిరుగుతూ మహిళలు పల్లె వాతావరణాన్ని పూల పరిమళాలతో, పాటల రాగాలతో, నవ్వుల హాస్యాలతో ముంచెత్తారు. ప్రతి ఇంటి వద్దనూ పూల పరిమళాలు వెదజల్లగా, ఎక్కడ చూసినా ఉత్సవ వాతావరణం నెలకొంది. బతుకమ్మ పండుగ అనేది కేవలం ఆచారం మాత్రమే కాదు, ఇది తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక,ఆడబిడ్డల ఐకమత్యానికి, సాంప్రదాయ పరిరక్షణకు బతుకమ్మ నిలువెత్తు సాక్ష్యం అని పేర్కొన్నారు. చిన్నారులు తమ చిన్న చిన్న చేతులతో బతుకమ్మను పూలతో అలంకరించడం గ్రామస్తుల హృదయాలను హత్తుకుంది.ప్రతీ ఏటా బతుకమ్మ పండుగను మరింత వైభవంగా నిర్వహించడం వలన కొత్తతరం పిల్లల్లో మన సంస్కృతి పట్ల గౌరవం పెరుగుతోంది అని ఆనందం వ్యక్తం చేశారు.మొత్తం గ్రామమంతా ఒక్క ఉత్సవకోణంగా మారి, ఎంగిలిపూలతో అలంకరించిన బతుకమ్మ చుట్టూ మహిళలు గంతులేసి పాడిన పాటలు, ఆడిన నృత్యాలు చూసిన ప్రతిఒక్కరికీ సాంప్రదాయ గర్వం కలిగేలా చేశాయన్నారు.బతుకమ్మ తెలంగాణ ఆడబిడ్డల ఆరాధన, మన సంస్కృతి సొగసు, సంప్రదాయాల మహిమకు ప్రతిబింబమని చెప్పుకోవచ్చు అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కిషన్ రెడ్డి మాజీ ఎంపిటిసి సురబోయిన ఉప్పలయ్య మాజీ ఎంపీటీసీ రంజిత చిరంజీవి కోట వెంకటరెడ్డి పాపిరెడ్డి పెద్దపులి శ్రీను సోమ గాని శ్రీను పులుసు వెంకన్న వివిధ పార్టీల నాయకులు పెద్దలు యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# 23న మా నాన్న విగ్రహావిష్కరణకు అందరూ రండి...

## స్నేహయూత్ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, నూకల అభినవరెడ్డి



**మహబూబాబాద్ జిల్లా సెప్టెంబర్ 21(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మరిపెడ మండలం ఈనెల 23వ తారీకున పురుషోత్తమాయ గూడెం స్టేజ్ సమీపంలో ఎన్ హెచ్ 365 జాతీయరహదారి పక్కనే ఉన్న ఏరువాక వ్యవసాయ క్షేత్రంలో దివంగత ప్రజానాయకుడు, స్నేహయూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు, మా..నాన్న నూకల నరేష్ రెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది మాజీయంపి ఆర్ సురేందర్ రెడ్డి చేతుల మీదుగా విగ్రహావిష్కరణ చేయడం జరుగుతుంది.నూకల నరేష్ రెడ్డి అభిమానులు, అనుచరులు, వారితో స్నేహం చేసిన వివిధ రాజకీయ పక్షాలనాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆదరించిన ప్రజలు ప్రతిఒక్కరూ హాజరుకావాల్సిం దిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నూకల అభినవరెడ్డి హృదయపూర్వకంగా కోరడం జరుగుతుంది.మీ అందరి ఆశీస్సులతో, అభిమానంతో, పెద్దల ప్రోత్సాహంతో, నాన్న వెంట నడిచిన, నిలిచిన, వారందరి సూచనలతో మీరు అభిమానించే ప్రజానేత నూకల నరేష్ రెడ్డి రాజకీయ వారసుడిగా మీతోనే ఉంటాను. నా..శక్తి మేరకు ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు.

# శుభాకాంక్షలు తెలియచేసిన కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్..



**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** అమెరికా పర్యటన ముగించుకుని కరీంనగర్ కి విచ్చేసిన నగర బి.ఆర్.ఎస్.పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్ ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియచేసిన మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ , సుడా మాజీ డైరెక్టర్ రవి వర్మ నేతి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంస్కృతికి ప్రతిబింబం బతుకమ్మ పండుగ..

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్ సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సాంస్కృతికి ప్రతిబింబం బతుకమ్మ పండుగ అని నకిరేకల్ ఎమ్మెల్యే వేము ల వీరేశం అన్నారు, ఎంగిలి పువ్వు బతుకమ్మ పండుగ నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం వారి స్వగృహం నందు నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న.. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నియోజకవర్గ ఆడపడుచులందరికి ఎంగిలి పువ్వు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు..

# వర్షంలోను బతుకమ్మ ఆడుతున్న మహిళలు

**యాదాద్రి సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని గ్రామాల్లో వర్షం కురుస్తున్నను బతుకమ్మ పండుగ సంబరాలు చేసుకుంటున్న మహిళలు. మహిళలకు సంబంధించిన పవిత్రమైన బతుకమ్మ పండుగను వరుణాదేవుడు కరుణ చూపించకున్నను గ్రామాల్లోని మహిళలు దుర్గమాతలై పట్టువిడువకుండా బతుకమ్మ పండుగను పాటలతో చెతుల చపట్లతో ఆడుతూ పాడుతూ ఉన్నారు.పల్లెర్ల గ్రామంలో బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడిత్యాల పద్మ నరేందర్ గుప్తా నివాసం దగ్గర వర్షంలోను బతుకమ్మ ఆడుతున్న గ్రామ ఆడపడుచులు,గ్రామ ప్రజలు, మహిళలు నూతన వస్త్రాలంకర ణలతో తిరోక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

## - డి నాగరాజు రామన్నపేట ఎస్సై

**రామన్నపేట సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** పల్లివాడ గ్రామా శివారులో ఉన్న మూసి వాగు నుండి ఇసుకను అక్రమంగా తరిలిస్తున్నరని నమ్మదగిన సమాచారం రాగా అట్టి సమాచారం మేరకు రామన్నపేట పోలీసువారు గస్తీ నిర్వహించగా పల్లివాడ గ్రామా శివారులో నాలుగు ఇసుక లోడు తో ఉన్న ట్రాక్టర్ రావడం తో అట్టి ట్రాక్టర్ లను పట్టుబడి చేసి అనుమతుల గురించి అడుగగా వారి దగ్గర ఎటువంటి అనుమతులు లేవని చెప్పగా వారి వివరాలు తెలుసుకొనగా వారు పల్లివాడ గ్రామానికి సంకబుడ్డి నరేష్ తండ్రి శ్రీశైలం, బైకాని ఉదయ్ కిరణ్ తండ్రి నాగమల్లయ్య, సల్ల జానీ తండ్రి సీతారాములు మరియు కల్లూరి నరసింహ తండ్రి మల్లయ్య అని తెలిసినది తరువాత పొలిసు స్టేషన్ కు అట్టి ట్రాక్టర్ లను తీసుకోని వచ్చి చట్ట ప్రకారం చర్యల గురించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడమైనది.

# క్రీడాకారుల్లో పోటీ తత్వం ఉండాలి

- అడిషనల్ డిసిపి సిహెచ్ కుమారస్వామి
- టేబుల్ టెన్నిస్ క్రీడా ప్రాంగణాన్ని సందర్శించిన అడిషనల్ డిసిపి



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** క్రీడాకారుల్లో పోటీ తత్వం ఉండాలని అడిషనల్ డిసిపి సిహెచ్ కుమారస్వామి అన్నారు. జిల్లా కేంద్రంలోని సర్దార్ పటేల్ స్టేడియం నందు అక్టోబర్ మాసంలో జరగనున్న రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ టోర్నమెంట్ లకు సిద్ధమవుతున్న టేబుల్ టెన్నిస్ క్రీడా ప్రాంగణాన్ని ఖమ్మం అడిషనల్ డి.సి.పి సిహెచ్ కుమారస్వామి ఆదివారం సందర్శించి క్రీడాకారులతో ఆడి వారి వివరాలు తెలుసుకున్నారు. ఆటల్లో పోటీ తత్వం ఉండాలని, క్రీడల్లో గెలుపు ఓటమిలు సహజమని అటువంటి అప్పుడే క్రీడాకారులలో ఉత్సాహం నింపుతుందని తద్వారా క్రీడా క్రొత్త పాఠాలు నేర్పుతుందని అన్నారు. ఖమ్మం నగరంలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో మెడల్స్ సాధించి క్రీడా స్ఫూర్తిని సాటాలని క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ క్రీడలో అత్యంత విలువైన ప్రమాణాలతో శిక్షణ ఇచ్చిన శిక్షకులు ఓలేటి సాంబమూర్తిని కుమార్ స్వామి అభినందించారు. ఈ కార్యక్రమానికి వ్యాపారస్తులు సుధాకర్, బాలభారతి స్కూల్ అధినేత ప్రవీణ్, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో యూరియా పంపిణీ: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** వానాకాలం పంటల సాగుకు అవసరమైన యూరియాను రైతులకు సకాలంలో సరఫరా చేశామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు అవసరమైన 45,678 మెట్రిక్ టన్నుల యూరియాలో 41,000 మెట్రిక్ టన్నులు కేటాయించబడగా, ఇప్పటివరకు 32,494 మెట్రిక్ టన్నులు రైతులకు పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. 76 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పిఏసీఎస్), 26 ఆగ్రో రైతు సేవాకేంద్రాలు, 446 ప్రయివేటు డీలర్ల ద్వారా పంపిణీ జరుగుతుందని తెలిపారు. రైతుల సౌకర్యం కోసం 66 కొత్త కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, యూరియా కేంద్రాల వద్ద కూపన్ల ఆధారంగా పంపిణీ జరుగుతోందని తెలిపారు. అధిక సంఖ్యలో రైతులు వచ్చినా అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, టెంట్లు, కుర్చీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సహకార సంఘాల ద్వారా మాత్రమే పంపిణీ చేయడం వలన బ్లాక్ మార్కెటింగ్, అక్రమ నిల్వలు, అధిక ధరలకు అమ్మకాలు పూర్తిగా నియంత్రించబడ్డాయని కలెక్టర్ అన్నారు. ప్రతి 2,500 ఎకరాలకు ఒక కొనుగోలు కేంద్రం ఏర్పాటుతో రైతులకు ప్రయాణ భారం తగ్గిందని వివరించారు. ఇకనుండి జిల్లాకు కేటాయించిన యూరియా మొత్తాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా మాత్రమే పంపిణీ చేయనున్న ట్లు కలెక్టర్ అన్నారు. జిల్లాలోని ప్రతి రైతుకు సరైన సమయంలో యూరియా అందేలా పర్యవేక్షణ కొనసాగుతుందని, అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పటాన్చెరు డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

## హెచ్ఎం డబ్ల్యూ ఎస్ అండ్ ఎస్ బి మేనేజర్ అరుణ్ కుమార్ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సమస్యల పరిశీలన



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు డివిజన్లోని గౌతం నగర్ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సమస్యలను కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మేనేజర్ అరుణ్ కుమార్ తో కలసి పరిశీలించడం జరిగింది. వర్షాల వల్ల డ్రైనేజీ కాలువలలో పేరుకుపోయిన చెత్తా, చెదారాన్ని తొలగిస్తామని,మురుగు నీరు రోడ్లపై ప్రవహించకుండ చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా కృషి చేస్తున్నామని,అందుకొరకు జిహెచ్ఎంసి అధికారులతో కలిసి సమిష్టిగా పనిచేస్తున్నట్లు తెలిపారు.ఆదివారం జిహెచ్ఎంసి సిబ్బందికి, సెలవు దినమయినప్పటికీ ప్రజల మేలు కొరకు కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సమస్యలను పరిశీలించేందుకు హెచ్ఎం డబ్ల్యూ ఎస్ అండ్ ఎస్ బి మేనేజర్ అరుణ్ కుమార్ తాను పిలవగానే వచ్చి, కాలనీలో సమస్యలను పరిశీలించడం జరిగిందని, అందుకు వారికి ప్రత్యేజ ధన్యవాదాలని తెలిపారు.



# సమర్ధవంతంగా స్యాండ్ బజార్ల ద్వారా ఇసుక సరఫరా

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**5 స్యాండ్ బజార్ కేంద్రాల ద్వారా పారదర్శకంగా ఇసుక సరఫరా**

**పుష్కలంగా ఇసుక - ఇందిరమ్మ ఇళ్లకు 1,100/- కే మెట్రిక్ టన్ను**

**మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్ ల నిర్వహణ**

**జిల్లాలోని స్యాండ్ బజార్ లలో ఇసుక లభ్యతపై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జిల్లాలో గృహ నిర్మాణ పనులకు, ముఖ్యంగా ప్రభుత్వ పథకాలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ళు సహా అన్ని నిర్మాణాల అవసరాలకు తగినంత ఇసుక అందుబాటులో ఉన్నదని, పారదర్శకంగా, సమర్థవంతంగా ఇసుక సరఫరాకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ (టిఎస్ఎండిసి) ఆధ్వర్యంలో జిల్లాలో కూసుమంచి, మధిర, కామేపల్లి, సత్తుపల్లి, ఖమ్మంలలో స్యాండ్ బజార్‌లను ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇట్టి స్యాండ్ బజార్ లలో ఇప్పటి వరకు మొత్తం 5194 మెట్రిక్ టన్నుల ఇసుక ఉండగా, అందులో 634 మెట్రిక్ టన్నులు వివిధ అవసరాలకు సరఫరా చేసినట్లు, ఇంకను 4560 మెట్రిక్ టన్నుల ఇసుక స్యాండ్ బజార్ లలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి 1,100/- లకే మెట్రిక్ టన్ను ఇసుక అందిస్తున్నట్లు తెలిపారు. కూసుమంచి స్యాండ్ బజార్ లో 1058 మెట్రిక్ టన్నుల ఇసుక ఉండగా, అందులో ఇప్పటివరకు 634 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయడం జరిగిందని, 424 మెట్రిక్ టన్నులు నిల్వ ఉన్నదని, అలాగే మధిరలో 1164 మెట్రిక్ టన్నులు, కామేపల్లిలో 832 మెట్రిక్ టన్నులు, ఖమ్మంలో 1500 మెట్రిక్ టన్నులు, సత్తుపల్లి స్యాండ్ బజార్‌లో 640 టన్నుల ఇసుక నిల్వ ఉందని కలెక్టర్ తెలిపారు. ఇసుక రీచ్ లను మహిళా సంఘాలకు కేటాయించి కూపన్ ల ద్వారా ఇందిరమ్మ ఇళ్లకు సరఫరా చేస్తున్నామని, ఇసుక సరఫరా పారదర్శకతతో, సమయానికి సరఫరా చేస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు ఇసుక కొరత రాకుండా జిల్లాలో సమన్వయంతో పంపిణీ జరుగుతుందని, ఎటువంటి సమస్యలైనా ఎదురైతే వెంటనే జిల్లా స్యాండ్ కమిటీకి సమాచారం అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# కల్వకుంట్ల కవిత అధ్యక్షతన తెలంగాణ ఆదివాసి జాగృతి సమావేశం...





**హుజురాబాద్, సెప్టెంబర్ 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** విద్య, ఉద్యోగం, ఉపాధి, రాజకీయ రంగాల్లో వెనుకబడిన వారికి అండగా తెలంగాణ జాగృతి పనిచేస్తుందని ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణలో బడుగు, బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, ఆదివాసుల హక్కులను పరిరక్షించడానికి తెలంగాణ జాగృతి ప్రత్యేక శ్రద్ధ తీసుకుం టుందని ఆమె తెలిపారు. సెప్టెంబర్ 21, ఆదివారం నాడు తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన తెలంగాణ ఆదివాసి జాగృతి సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, రాజ్యాంగ ఫలాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంకా అందని వారికి తెలంగాణ జాగృతి అండగా ఉంటుందని అన్నారు. ముఖ్యంగా ఆదివాసుల పండుగలు, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించేందుకు క్యాలెండర్ రూపొందించి, ప్రతీ సంవత్సరం వారి జాతరలు, నాయకుల వర్ధంతి, జయంతులను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆమె చెప్పారు.ఈ మంచి నిర్ణయాలు తీసుకున్న కవితకు తెలంగాణ ఆదివాసి జాగృతి తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు, ఇతర నాయకులు కూతాడి రవికుమార్, కురుసాంగి వేణు, సోయం గోవర్ధన్, పాతపల్లి నరసింహ, రామకృష్ణ, ప్రకాష్, శడుమాకి సంజీవ్, ఆత్రం సాయి, కుర్ర రవీందర్, పాలకుర్తి కృష్ణ, మాధవి, పురుషోత్తం, సుదర్శన్, వెంకటేష్, కురుసాంగి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప గాంధేయవాది కొండా లక్ష్మణ్ బాపూజీ: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** తొలి మలి దశ ప్రత్యేక తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప గాంధేయవాది కొండా లక్ష్మణ్ బాపూజీ అని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కొనియాడారు.కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా పటాన్చెరు పట్టణంలోని బాపూజీ కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మూడు తరాలపాటు అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. జాతికి వారు చేసిన సేవలను భవిష్యత్తు తరాలకు అందించాలన్న సమున్నత లక్ష్యంతో పటాన్చెరులో ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన అదృష్టం తనకు దక్కిందన్నారు. బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.



# ప్రతి రైతుకు ఒక్కో యూరియా బస్తా మాత్రమేనంటూ ఆంక్షలు




**యూరియా పంపిణీలో రైతులకు "వెన్నుపోటు"**

**- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న అధికారులు**

**- ఒక్క బస్తా కోసం ఎర్రటెండల్లో క్యూ లైన్లో రైతులు, కౌలు రైతులు**

**- "అనుకూలం"గా ఉన్న వారికి 3 నుండి 10 యూరియా బస్తాలా పంపిణీ**

**- మూడు బస్తాలు ఎలా పంపిణీ చేశారో..?**

**- సీజన్ దాటుతున్న అందని వైనం...,**

**- వ్యవసాయ శాఖ నిబంధనలకు తూట్లు**

**- ఒక్క యూరియా బస్తా అందక రైతుల ఎదురుచూపు**

**- యూరియా బస్తాలో రూ. లక్షల్లో దోపిడీ**

**- కౌలు రైతుల యూరియా కోసం ఇక్కట్లు**

**సమగ్ర విచారణ జరుపాలని డిమాండ్ : బానోత్ దేవేందర్**

**కురవి సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** రైతు అనే పదానికి అర్థమివ్వాల్సిన ప్రభుత్వం, వ్యవస్థ – కానీ ఇప్పుడది రైతులను నెత్తిన మోపాల్సిన బాధ్యతను మర్చిపోయినట్టు కనిపిస్తోంది. యూరియా వంటి ముఖ్యమైన ఎరువుల పంపిణీలో జరుగుతున్న అక్రమాలు రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నాయి. ప్రభుత్వం పారదర్శకంగా పంపిణి చేయాలని ఆదేశాలు ఉన్న మహబూబాబాద్ జిల్లా కురవి ఉమ్మడి మండలంలోని మండలాల వ్యవసాయ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రైతులను వెన్నుపోటు పొడిచి "అనుకూలం"గా ఉన్న వారికి 3 నుండి సుమారు 10 బస్తాల యూరియా పంపిణి చేశారు. ఈ ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన యూరియా ఎరువులు చాలా చోట్ల కాలేపుల మీదే అమ్మకం జరుగుతున్నట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారిక ధర రూ.266 ఉన్న యూరియా బస్తాను రూ.400 లేదా అంతకంటే ఎక్కువకు కొనాల్సి వస్తోంది. అంతేగాక, కొన్నిచోట్ల స్థానిక రాజకీయ నాయకులు లేదా డీలర్ల దందాతో, బస్తాలు ఎంపిక చేసిన కొద్దిమందికి మాత్రమే అందుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. **యూరియా పంపిణీలో ఇష్టారాజ్యం..,** రైతులకు గిట్టుబాటు ధరలు లేకపోవడం, విత్తనాల లోపం, నకిలీ మందులు, నీటి సమస్యలు ఇవన్నీ ఎదురవుతున్న సమయంలో ఎరువుల దుర్వినియోగం మరింత కష్టాలను కలిగిస్తోంది. ఇది కేవలం పంపిణీ లోపం మాత్రమే కాదు, రైతుల పట్ల జరుగుతున్న అన్యాయం. పంపిణీ వ్యవస్థను పారదర్శకంగా మార్చి, మాఫియా హస్తక్షేపం తొలగించకపోతే రైతు కంట కన్నీరు ఆగదు. సకాలంలో సరైన ధరకు ఎరువులు అందకపోతే, దీని ప్రభావం ప్రత్యక్షంగా పంట దిగుబడిపై పడుతుంది. ఒక్క బస్తా దొరక్క ప్రస్తుతం చాలా మంది రైతులు ఎదుర్కొంటున్న వాస్తవం. **"ఒక్క బస్తా యూరియా కోసం నా గమ్యం నరకం అయింది!"** ఉదయం నుంచీ రాత్రి వరకు లైన్లో నిల్చొన్నా.., గుండె మరిగిపోతున్న ఎండలో నా., నా మట్టికోసం నా ప్రాణమే పణంగా పెట్టా,,, కానీ, నాకొచ్చింది నిస్సహాయత, నిరాశ మాత్రమేనని రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు. ఒక్క యూరియా బస్తా కోసం రోజంతా క్యూ లైన్‌లో నిలబడ్డాం. తాగడానికి నీళ్లే లేవు, తినడానికి తిండి లేదు. ఎండల వేడిలో క్యూలో ఉన్న ఒక్క బస్తా అందక మా కన్నీళ్లను అధికారులు చూశారో లేదోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు అనుకూలంగా ఉన్న కొన్ని గంటలకే వచ్చిన వాళ్లకు, "తమవాళ్లకు" మాత్రం 3 బస్తాల నుండి సుమారు 10 చొప్పున ఇచ్చారు. వ్యవసాయ అధికారుల దయ దొరకని రైతులెందరో..,తమ బాధలు చెప్పుకుంటూ కన్నీరు పెట్టుకుంటున్నారు. **ఇది మన అధికారుల తీరు..?** ఇది రైతన్నను ఆదుకోవాల్సిన వ్యవసాయ శాఖ తీరునా? అన్నదాత అనుకునే రైతును ఇలా చిన్నచూపు చూస్తే.. రేపటి పంట ఎలా పండుతుంది? పంటల సీజన్ దాటుతున్నా, కొంతమంది రైతులకు, కౌలు రైతులకు ఒక్క బస్తా యూరియా కూడా అందడం లేదంటే, అది వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యపు సంకేతమే. **రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు..,** పంట దిగుబడిపై ప్రభావం – సమయానికి యూరియా లేకపోతే పంట సరైన పెరుగుదలకూ, దిగుబడికీ ఆటంకం కలుగుతుంది. ఎరువులు లేకపోవడంతో దిగుబడి తగ్గుతుంది. ఫలితంగా రైతులకు ఆర్థికంగా నష్టం జరుగుతుంది. అధికారుల, మధ్యవర్తుల దోపిడీ ఎక్కువైంది. **నిబంధనలకు తూట్లు..,మాన్యువల్ అమ్మకాలు** యూరియా (ఇతర సబ్సిడీ ఎరువులు) పంపిణీకి కొన్ని నియమాలు అమలులో ఉన్నాయి, ఈ-పిఓఎస్/ ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్, రీటైల్ డీలర్లు తయారు చేసిన సబ్సిడీ ఎరువులు పిఓఎస్, డివైస్ ద్వారా మాత్రమే విక్రయించాలి. మాన్యువల్ అమ్మకాలు జరగకూడదని ప్రభుత్వం, జిల్లా అధికారులు వ్యవసాయ శాఖ నిబంధనలు పాటించాలని ఆదేశాలు జారీ చేసిన ఇక్కడి అధికారులు తుంగలో తొక్కి తమ అనుకూలంగా ఉన్న వారికి యూరియా పంపిణి చేయడం కోసం నిబంధనలకు తూట్లు పొడిచి మాన్యువల్ అమ్మకాలు జరిపారు. **"భూమి ఆధారం లేకుండా"నే పంపిణీ..,** "భూమి ఆధారం లేకుండా" లేదా "ఆన్‌లైన్ నమోదు లేకుండా" యూరియా ఇవ్వడమంటే ప్రతిబంధ పరమైన వ్యవస్థ ఉల్లంఘన అని భావించాలి. యూరియా పంపిణిలో ఎలాంటి అదారాలు లేకుండా టోకెన్ల ద్వారా పంపిణి చేశారు. సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. **సమగ్ర విచారణ జరుపాలి : రైతు బానోత్ దేవేందర్ నాయక్** పంటల సిజన్ దాటుతున్న రైతులకు, కౌలు రైతులకు యూరియా పంపిణి చేయడంలో వ్యవసాయ అధికారులు విఫలం చెందారు. కురవి, సీరోలు మండలాల్లో వ్యవసాయ, సొసైటీ అధికారులు తమకు అనుకూలంగా ఉన్నవారికి సుమారు 10 బస్తాల చొప్పున పక్కదారి పట్టించారు. దీంతో ఒక్క బస్తా కూడా దొరక్క రైతులు, కౌలు రైతులు యూరియా కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొంది. ప్రతి రైతుకు ఒక్కో బస్తా మాత్రమే అంటూ ఆంక్షలు విధించిన అధికారులు ఎక్కువ భస్తాలు పంపిణి ఎలా చేశారో సమాధానం చెప్పాలని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాదు "చిల్లర" లేదు అంటూ లక్షలల్లో డబ్బులు దోచుకున్నారని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి యూరియా పంపిణిలో జరుగుతున్న అవకతవకాలపై సమగ్ర విచారణ జరుపాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# జీఎస్టీ సంస్కరణలవల్ల జరిగిన నష్టమేంది..?







**- దమ్ముంటే మీడియా ముందు చెప్పండి.**

**- ఇడ్లీ, దోశ, వడ అంటూ పనికిమాలిన మాటలు మాట్లాడమేంది?**

**- దేశ ఆర్థిక మంత్రి నిర్మలా దక్షిణాది వ్యక్తే కాదా?**

**- నిజంగా సమస్య ఉంటే ఆమె దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవచ్చు కదా?**

**- కొండా లక్ష్మణ్ బాపూజీ....మీరే తెలంగాణ స్ఫూర్తి**

**- కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్....**

**- కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన బండి సంజయ్**

**కరీంనగర్,సెప్టెంబర్21(పీసీడబ్ల్యూ న్యూస్):** జీఎస్టీ సంస్కరణలవల్ల ప్రజలకు జరిగిన నష్టమేమిటో చెప్పకుండా ఇడ్లీ, దోశ, వడ అంటూ పనికిమాలిన మాటలు మాట్లాడటం సరికాదంటూ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. దేశ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దక్షిణాది వ్యక్తేనని, నిజంగా జీఎస్టీ సంస్కరణలవల్ల ఏదైనా సమస్య ఉంటే ఆమె దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా బండి సంజయ్ ఈరోజు కరీంనగర్ లో జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావుసహా స్థానిక బీజేపీ నేతలతో కలిసి కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఏమన్నారంటే... తెలంగాణ ఉద్యమ పతాక... చేనేత సహకారోద్యమ నేత.... భరతమాత ఒంటిపై మెరిసే చేనేత వస్త్రం.... నిజాం నిరంకుశ పాలనపై తిరుగుబావుటా... తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక..... తిరుగుబాటుకు తొలి బావుటా కొమరం భీమ నడయాడిన ఆదివాసీ మట్టిపూల పరిమళాలు వెదజల్లే నేలపై మెరిసిన పతాక.... బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత.... నిజాయితీకు నిలువుటద్దం.... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన ఇంటినే త్యాగం చేసిన జల ద్రుశ్య ప్రదాత (కేసీఆర్ మొట్ట మొదట పార్టీ పెడతానంటే తన ఇంటినే టీఆర్ఎస్ ఆఫీస్ (జల ద్రుశ్యం) గా మార్చి తెలంగాణ రాష్ట్ర అంకుర్పారణకు చేసిన మహనీయుడు మన కొండా లక్ష్మణ్ బాపూజీ. ఇయాళ ఆ మహనీయుడి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తూ ఆయనను స్మరించుకునే అవకాశం వచ్చింది. నమ్మిన సిద్ధాంతాల కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయుడు బాపూజీ. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం శక్తివంచన లేకుండా కృషి చేసిన నాయకుడు. చేనేత, చేతివృత్తుల కార్మికుల కంచంలో అన్నం మెతుకుగా మారిన మానవతావాది కొండా లక్ష్మణ్ బాపూజీ. స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీ టోపీ పెట్టుకుని 'సిటిజన్ ప్రొటెక్షన్ కమిటీ' పేరుతో పౌర హక్కుల కోసం పోరాడి అనేక సార్లు జైలుకు వెళ్లిన యోధుడు బాపూజీ. ఆధిపత్యాన్ని సహించని వ్యక్తిత్వం బాపూజీ సొంతం. తన జీవితమంతా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, బలహీనవర్గాలకు రాజ్యాధికారం అనే లక్ష్యాల కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ. నిజాం రాజును అంతమొందిస్తే తప్ప హైదరాబాద్ సంస్థాన ప్రజలకు విముక్తి లేదని భావించిన బాపూజీ మీర్ ఉస్మాన్ అలీఖాన్‌పై బాంబు దాడికి వ్యూహం రచించి అమలు చేసిన వ్యూహకర్త. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నిర్బంధించబడిన నాయకులకు పార్టీలతో నిమిత్తం లేకుండా ఉచిత న్యాయ సహాయం అందించిన గొప్ప న్యాయవాది బాపూజీ. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉపసభాపతిగా, మంత్రిగా, శాసనసభ్యునిగా మచ్చలేని నాయకుడిగా సేవలందిస్తూ ఈ తరం నాయకులకు స్ఫూర్తిగా నిలిచిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ. తెలుగు నేలపై సైకిల్ యాత్ర, పాదయాత్రలకు శ్రీకారం చుట్టిన మొట్ట మొదటి వ్యక్తి. ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన నాయకుడు కొండా లక్ష్మణ్. 'తెలంగాణ పీపుల్స్ పార్టీ' స్థాపించి ప్రత్యేక రాష్ట్ర కాంక్షను చాటిన బాపూజీ తన నివాసమైన 'జలదృశ్యం' లోనే తెలంగాణ రాష్ట్ర సమితికి పురుడు పోశారు. అంతే కాదు....తెలంగాణ తల్లికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం నినదించిన ప్రతి ఒక్కరికీ అండగా నిలిచిన (దేవేందర్ గౌడ్, ఆలె నరేంద్ర, గద్దర్, విమలక్క) మహనీయుడు మన బాపూజీ కొండా లక్ష్మణ్ జీ. 96 సంవత్సరాల పండు ప్రాయంలో కూడా ఎముకలు కొరికే చలిని లెక్క చేయకుండా ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో తెలంగాణ కోసం దీక్ష చేశారంటే బాపూజీకి తెలంగాణపట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. బాపూజీ విలువలు, త్యాగం, పట్టుదల, నిజాయితీ, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయం. ఈ సందర్భంగా నేను ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరేదొక్కటే. మనం ఇయాళ ఉంటాం...రేపు పోతాం... కానీ మనం చేసే మంచి మాత్రం నిత్య నూతనం. ఎప్పటికీ బతికు ఉంటది. పది మందికి స్ఫూర్తినిస్తది. ఆ స్ఫూర్తే మన కొండా లక్ష్మణ్ బాపూజీ. ఆ మహనీయుడు చేసిన త్యాగాలను, నిజాయితీని నేటి తరానికే కాదు, భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. అందుకే కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి, వర్ధంతిని ఊరువాడా అధికారికంగా జరుపుకునేలా కార్యక్రమాలు నిర్వహించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉంది. తద్వారా కొండా లక్ష్మణ్ బాపూజీ కలలు కన్న తెలంగాణ గ్రామ స్వరాజ్యాన్ని సాధించుకుందాం. అట్లాగే ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ పుట్టినరోజును పురస్కరించుకుని ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా పక్షోత్సవాలు నిర్వహిస్తున్నాం. అందులో భాగంగా రేపటి నుండి 29 వరకు ప్రతి రోజు జీఎస్టీ సంస్కరణ వల్ల జరిగిన ప్రయోజనాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం. జీఎస్టీపై పెద్ద ఎత్తున సంస్కరణలు తెచ్చాం. రేపటి నుండి జీఎస్టీ కొనుగోలు దారులకు, అమ్మకం దారులను సనన్మానిస్తాం. దురద్రుష్టమేందంటే ఇడ్లీ దోశ, వడ అంటూ, సౌత్, నార్త్ అంటూ పనిలేనోళ్లు పనికిమాలిన మాటలు మాట్లాడుతున్నరు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సౌత్ వ్యక్తి. ఏమైనా ఇబ్బందులుంటే ఆమెతో మాట్లాడి సమస్య ఉంటే పరిష్కరించుకోవచ్చు. లేకుంటే నష్టం జరిగితే మీడియా ద్వారా ప్రజలకు చెప్పవచ్చు. అట్లాకాకుండా ఇడ్లీ దోశ వడ అంటూ అడ్డగోలుగా మాట్లాడితే ఎట్లా? అట్లొండోళ్లకు ప్రజలే బుద్ది చెబుతారు.

# ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ

**ఒక్కేసి పూవ్వేసి చందమామ ఒక్క చామాయే చందమామ... అంటూ పాటలతో...గంగయ్య కుంట.వద్ద ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు జరుపుకుంటున్న మహిళలు**



**నరసింహుల పేట సెప్టెంబర్21(పీసీడబ్ల్యూ న్యూస్):** డోర్నకల్‌లోని అన్ని మండలాలలో తోపాటు మండల కేంద్రంలోని ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు. మహిళలు తిరోక్క పూలు తెచ్చి బతుకమ్మలు పేర్చి చెరువు దగ్గరికి తీసుకెళ్లి ఆటపాటలతో చుట్టు తిరుగుతూ చప్పట్లు వేస్తూ సంబరాలు చేసుకున్నారు.బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ ఊరూరా సంబురాలు చేసుకునే రోజు రానే వచ్చింది. బతుకమ్మ సంబరాలు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగియనుంది. యువతులు, ముత్తయిదువులు ఆడుతూ పాడుతూ అలరించే అరుదైన పండుగ బతుకమ్మ. ఇది ప్రకృతిని ఆరాధించే పెద్ద పండుగ. పూలు బాగా వికసించే కాలంలో, జలవనరులు సమృద్ధిగా పొంగిపొర్లే సమయంలో ఈ పండగ వస్తుంది. భాద్రపద అమావాస్య నుంచి తొమ్మిది రోజుల పాటు కొనసాగే ఈ వేడుకలను ఘనంగా జరుపుకునేందుకు ఆడపడుచులు సిద్ధమయ్యారు.ఒక్కో రోజు ఒక్కో రూపంలో..మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మరెండో రోజు అటుకుల బతుకమ్మమూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ నాలుగో రోజు నానే బియ్యం బతుకమ్మఐదో రోజు అట్ల బతుకమ్మఆరో రోజు అలిగిన బతుకమ్మఏడో రోజు వేపకాయల బతుకమ్మఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మతొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మతొమ్మిది రోజులు.. ప్రత్యేక నైవేద్యాలుపూల పండగకు సిద్ధమైన ఆడపడుచులు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలు మరియు మహిళలకు త్రాగునీరు ఏర్పాట్లు చేసినట్లు గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళలు సిహెచ్ నాగలక్ష్మి స్వప్న అనుష అనసూయ శ్రావణి లలిత దేవి మమత తో పాటు తదితరులు మహిళలు పాల్గొన్నారు



# ప్రఖ్యాత కొయ్యబొమ్మల కళాకారుడు కీర్తిశేషులు మోతె జగన్నాథం కళాబృందానికి బిట్స్ పిలనీలో ఘన సన్మానం





**హన్మకొండ సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యు న్యూస్):** తెలంగాణ రాష్ట్రం, జనగాం జిల్లా, నర్మెట్ట మండలం లోని అమ్మాపురం గ్రామాని కి చెందిన ప్రఖ్యాత కొయ్య బొమ్మల కళాకారుడు కీర్తి శేషులు మోతె జగన్నాథం అమూల్యమైన కళను గుర్తిస్తూ, ఆయన సతీమణి మోతె ఉప్పలమ్మ, కుమారుడు కనకయ్య నరసయ్య శ్రీనివాస్, కొండయ్య, మీనయ్య ఐలెయ్య, యాదగిరి, శంకర్ రవి వారి కళాబృందాన్ని బిర్లా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (బిట్స్), పిలనీలో ఘనంగా సన్మానించారు. ఈ అవార్డును మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా అందచెయ్యడం జరిగింది ."ఎంపవరింగ్ లైవ్లిహుడ్స్, హానరింగ్ ఎక్సలెన్స్" నిర్వహించిన "ఆశా గీతాంజలి 2025" "అమ్మ ఒడి - నా తెలంగాణ " రాయపూడి నాగేంద్ర రచించిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో అందజేశారుఈ సందర్భంగా పలువురు ప్రముఖులు కొయ్యబొమ్మల కళపై మోతె జగన్నాథం కుటుంబం చూపిన అంకిత భావం, త్యాగం మరియు సంప్రదాయ కళల పరి రక్షణలో వారి విశిష్ట సేవలను కొనియాడారు. దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ వేదకుమార్ మణికొండ మాట్లాడుతూ, ఈ సన్మానం కీర్తిశేషులు మోతె జగన్నాథం కుటుంబం మరియు వారి కళాపై మనం కలిగిన గౌరవానికి ప్రతీకం అని అన్నారు. బలరాం సి ఎం డి, సింగరేణి కాలరిస్,ప్రో.. యం. పాండు రంగారావు కాకతీయ హెరిటెజ్ ట్రస్ట్ సభ్యులు , పేరాల శేఖర్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ విచ్చేయగా, ఇతర ప్రజా ప్రతినిధులు ఈటల రాజేందర్, పైడి రాకేష్ రెడ్డి, కోవ లక్ష్మి, పల్వాయి హరీష్ బాబు, బిట్స్ పిలనీ డైరెక్టరు ప్రో ..ముఖర్జీ, డీన్ ప్రో ..యోగేశ్వరిని, ఇతర ప్రొఫెసర్లు విద్యార్థులు మరియు తెలంగాణ రాష్ట్రం నుండి వచ్చిన అనేకమంది ఆదివాసీలు, కళాకారులు, సామాజిక వేత్తలు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులు




**హన్మకొండ సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యు న్యూస్):** కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా బాపూజీ విగ్రహానికి పూల మాల వేసి నివాళు లు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐతం నగేష్ బిఎల్ఎఫ్ వరంగల్ ఇన్చార్జ్, మాట్లాడుతూ.. స్వతంత్ర సమరయోధుడు, తెలంగాణ సాయిధ రైతాంగ పోరాట యోధుడు, చేనేత కార్మికుల హక్కుల యోధుడు తొలి మలి దశ తెలంగాణ ఉద్యమకార యోధుడు, రాజ నీతజ్ఞుడు, అడ్వకేట్, బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం నిరంతరం శ్రమించిన కార్మిక నాయకుని ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ కొమురయ్య, ధర్మపురి రామారావు బీసీ బహుజన సంఘ రాష్ట్ర అధ్యక్షుడు, రౌతు శ్రీనివాస్ తెలంగాణ ఉద్యమ కారుడు, తదితరులు పాల్గొన్నారు.

# దేవన్నపేటలో ఘనంగా జరిగిన బతుకమ్మ ఉత్సవాలు





**హన్మకొండ సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యు న్యూస్):** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట లో తొలి రోజు బతుకమ్మ వేడుకలు అంగ రంగ వైభవంగా జరిగాయి. ఊరు వాడ అంత ఒక్కటిగా చేరి కోలాటాలతో బతుకమ్మ పాటలతో బతుకమ్మను కొనియాడారు. ఈ పండుగ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొని మాట్లాడుతూ దేవన్నపట గ్రామంలో ప్రతి సంవత్సరం ఈ బతుకమ్మ వేడుకలు అంగ రంగ వైభవంగా జరుగుతాయి. రంగు రంగుల పూలు, గునుగుతో ఎంతో అందంగా బతుకమ్మ లను పేర్చి, పిల్లల నుంచి మొదలుకొని మహిళల వరకు అందరూ సంతోషంగా జరుపుకుంటున్నారు. మహిళలకు ఎంతో ఇష్టమైన, ఆనందాన్ని ఇచ్చే బతుకమ్మ పండుగని, అన్నారు. ఈ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు బతుకమ్మ చీరలు ఇవ్వాలని, అలాగే మహా లక్ష్మీ పథకం ద్వారా ప్రతీ మహిళకు 2,500 రూపాయలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు పాల్గొని ఆనందించారు.



## దసరా పండుగకి ఊరికెళ్తున్నారా

# జర ఇల్లు భద్రం

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**హన్మకొండ సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యు న్యూస్):** దసరా సెలవులకు వెళ్లే ప్రజలు జాగ్రత్తగా వుండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలను అప్రమత్తం చేశారు. దసరా సెలవులను పురస్కరించు కొని తమ స్వగ్రామాలు, విహార యాత్రలకు తరలి వెళ్తుండడంతో ఇండ్లల్లో చోరీలను నియంత్రణ చేసేందుకు పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. అలాగే చోరీల కట్టడికై ప్రజలు సైతం తమ వంతు భాధ్యత పోలీసులు తెలిపిన ఈ క్రింది సూచనలను పాటించాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు.సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్ను ఏర్పాటు చేసుకోండం మంచిది.తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో లేదా మీగ్రామ పోలీస్ అధికారికి సమాచారం ఇవ్వండి.వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాం.ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలే తప్ప,పక్కింటి వారికి తెలిసిన వారికి ఇచ్చి మోసపోవద్దు.మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిది.నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్/ సెక్యూరిటీ గార్డ్/ సర్వెంట్ గా నియమించుకోవాలి. సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండి మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి.ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్/ ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి. ఊరు వెళు తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి.ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కట్టెన్ వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి.ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చమని చెప్పాలి.ఇంటి ముందు చెత్త చెదారం,న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది.మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయండి.ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం అవుతుందని సీపీ తెలిపారు.




# ఆర్సిఎం ఎయిడెడ్ పోస్టుల భర్తీలో జరిగిన ఆరు కోట్ల కుంభకోణం పై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించి విచారణ చేపట్టాలి

### ఆర్సిఎం ఎయిడెడ్ పోస్టుల నోటిఫికేషన్ రద్దు చేయాలి

### ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ డిమాండ్



**కడప సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యు న్యూస్):** వైయస్సార్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించిన ఆర్ఎస్ఎఫ్ నాయకత్వం కడప జిల్లా వ్యాప్తంగా రోమన్ క్యాథలిక్ మిషన్(ఆర్ సి ఏం ) యాజమాన్యం ఫాదర్ జాన్సన్ చెటూర్, ఫాదర్ సురేష్, ఫాదర్ బాలరాజు, టీచర్ రవీంద్రబాబు, లెక్చరర్ కమలాపురం బాలరాజు లు ఇష్టారాజ్యంగా ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి తొక్కి ఒక్కో పోస్టు 10 లక్షల నుండి 30 లక్షల వరకు బేరం పెట్టి 24 పోస్టులు భర్తీ చేసి ఆరు కోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడ్డారని తక్షణమే రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జిల్లా కలెక్టర్ ఈ కుంభకోణంపై పూర్తి దర్యాప్తు చేపట్టి బాధ్యులపై క్రిమినల్ కేసులో నమోదు చేసి,అరెస్ట్ చేయాలని,వెంటనే ఈ నోటిఫికేషన్ రద్దు చేసి రీ నోటిఫికేషన్ విడుదల చేయాలని, ఉపాధ్యాయులకు ట్రెజరీ జీతాలు ఆపాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు జగన్ నాయక్ మాట్లాడుతూ కడప జిల్లాలో ఆర్ సి ఏం యాజమాన్య ప్రభుత్వ అనుమతులతో గత సంవత్సరం ఎయిడెడ్ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశారు. ఇవి కూడా ఎక్కడ రోస్టర్ పాయింట్స్ ప్రకారం అభ్యర్థులు లేరని తప్పుడు పత్రాలతో మతమార్పిడి చేసి, భారత రాజ్యాంగంలోనే లేని ఓసి క్రిస్టియన్ మైనారిటీ ఒక కులాన్ని ఆర్ సి ఎం వారే సృష్టించి ఐదు పోస్టులు భర్తీ చేశారని తెలిపారు. మరో ఇద్దరి కుల పత్రాన్ని కూడా మార్చారని వారు తెలిపారు. అదేవిధంగా ఆర్సిఏం యాజమాన్యం ఇంకా భరితెగించి ఆర్జెడి, డిఈఓ అనుమతులు ఇచ్చిన ఆదేశాలను పక్కన పెట్టి, ఆర్సీఏం యాజమాన్యం రోస్టర్ పాయింట్లను, పాఠశాలలను, ప్రాంతాన్ని తారు మారు చేసి ఇష్టం వచ్చి నట్లు ఉద్యోగాలు ఇచ్చారు. మైదుకూరు మండలం కనిగిరి లో ఇవ్వాల్సిన పోస్టులను కడపలోని సెయింట్ జోసెఫ్ స్కూల్ లో ఇక్కడివి అక్కడ అన్నట్లు ఇష్టం వచ్చినట్లు పోస్టింగ్ లు ఇచ్చారు. అదేవిధంగా ప్రభుత్వ నిబంధనల నోటిఫికేషన్ ప్రకారం ఇచ్చిన పోస్టులను భేకతారు చేస్తూ కడప, మైదుకూరు, పోరుమామిళ్ల, కలసపాడు,రామాపురం బద్వేల్ ఇలా చాలా మండల ఏంఈఓ ల తో ఆర్సీఏం యాజమాన్యం కుమ్మకు అయ్యి ఖజాన శాఖ వారిని కూడా బోల్తా కొట్టించి జీతాలు తీసుకుంటున్నారు. ఇలా ప్రభుత్వం ఒక చోట పోస్టుల భర్తీ కి అనుమతులు ఇస్తే, ఆర్సీ ఏం యాజమాన్యం మరొకచోట తమకు ఇష్టం వచ్చిన వారికి పోస్టులను ఇచ్చి యదేచ్చగా అక్రమాలకు పాల్పడుతున్నారని, వారి పైన విచారణ జరిపి, క్రిమినల్ కేసులు నమోదు చేసి, జైలు పంపాలని డిమాండ్ చేశారు. అంత వరకు పోరాటం చేస్తామని హెచ్చరించ్చారు... ఈ కార్యక్రమంలో RSF జిల్లా అధ్యక్షులు శివ, నాయకులు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు

# గొలుసు రాతలకు కట్టడి

- ప్రశ్నించే పాత్రికేయుని రేటు రోజుకు 33 /రూపాయలు చెల్లింపు
- ఉరవకొండ మండలంలో ఊరువాడ గొలుసు దుకాణాలే
- మామూళ్లు, నిద్రా మత్తులో ఎక్సైజ్ అధికారులు.
- బడి, గుడి ప్రాంతాల్లో నిబంధనలు జానే దేవ్.
- అధినేత సీఎం ఆదేశాలు బేఖాతార్




**ఉరవకొండ సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యు న్యూస్):** ఉరవకొండ మండలంలో ఊరువాడ గొలుసు దుకాణాలు వెలిశాయి. గొలుసు దుకాణాలను నియంత్రించాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు సిబ్బంది మామూళ్లు నిద్ర మత్తులో జోగుతున్నారు. బడి, గుడి ప్రాంతాల్లో మద్యం దుకాణాలు నిర్వహించరాదనే నిబంధనలు సైతం బే ఖాతార్ చేశారు. ఉరవకొండ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ కళాశాల పక్కనే మద్యం దుకాణం నిర్వహిస్తున్నారు, అలాగే స్థానిక ఎదురు బసవేశ్వర దేవస్థాన సమీపంలో మరో మద్యం షాపు నిబంధనలకు పాతర వేసి నిర్వహిస్తున్నారు మండల వ్యాప్తంగా 16 పంచాయితీల్లో ప్రతి గ్రామంలో గొలుసు దుకాణాలు పోటాపోటీగా నిర్వహిస్తున్నారు. మోపిడి, నెరమెట్ల తదితర గ్రామాల్లో ముఖ్య కమ్యూనిస్టు నేతలు ఉన్నారు. వారు సైతం నిరోధించే దిశగా ఉద్యమాలు చేపట్టటం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.- లైసెన్సు షాపుల యజమానులు సంపూర్ణ సహాయ సహకారాలతో గొలుసు దుకాణాల్లో యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. గ్రామాల్లో మూడు పువ్వులు ఆరుకాయలుగా విరాజిల్లుతున్నాయి. బాటిల్లపై గొలుసు దుకాణ నిర్వాహకులు అధిక మొత్తలు వసూలు చేస్తున్నారు. ఇక సివిల్ పోలీసులు ఎక్సైజ్ పోలీసులు అండదండలతో ఇవి మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగటం కొసమెరుపు.ప్రశ్నించే పాత్రికేయుల సైతం యూనియన్ ముసుగుల్లో కొందరు మామూలు దండుకుంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. నెలకు రూ వెయ్యి రూపాయలు చొప్పున విలేఖరికి మామూలు చెల్లిస్తున్నారని బహిరంగ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో రోజుకు 33/ రూపాయలు చొప్పున పాత్రికేయుడు లబ్ధి పొందుతున్నారు. పవిత్రమైన వృత్తి విలువలు దిగజార్చి ఇంత చౌకబారు మొత్తం పాత్రికేయుల ముఖాలకు కొట్టటం విడ్డూరం. ఇక రెండు, మూడు అక్షరాల దినపత్రికల విలేకరులు మాత్రం వేళల్లో దొబ్బేస్తున్నారు. ఇక అక్రిడేషన్ ఉన్న పత్రికలు, పిడిఎఫ్ పత్రికలు, ప్రింట్ మీడియా తదితర భేదభావాలతో అక్రమార్కులు సైతం ఇష్టా రీతిగా వ్యవహరించడం జరుగుతోంది. విడపనకల్ మండలం లో కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న గ్రామాల్లో భలేగా బెల్టు దుకాణాలు నిర్వహిస్తున్నారు.బెల్టు షాపులు నిర్వహించడం, నిరోధిస్తాం, గొలుసు నిర్వాహకులకు మద్యం సరఫరా చేస్తే లైసెన్సులు రద్దు చేస్తామని అధినేత సీఎం చంద్రబాబు బహిరంగ ప్రకటనలు చేశారు. అయితే ఉరవకొండ మండలం, విడపనకల్ మండలం, వజ్రకరూరు కూడేరు మండలాల్లో బెల్టు దుకాణాలే దుకాణాలు.గ్రామాల్లో కూలి నాలి చేసుకునే వ్యక్తులు, ఉపాధి కూలీలు మద్యానికి బాణసులై తమ సంపాదన మొత్తం మద్యానికే తగలేస్తున్నారు. గ్రామాల్లో బెల్టు షాపులు నిరోధించే దిశగా తక్షణమే కట్టడి చర్యలు తీసుకోవాలని మహిళలు, ప్రజలు కోరుతున్నారు.